ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక







ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి : 12 సంచిక : 184 సోమవారం 11-08-2025 పేజీలు : 8 వెల :3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily,
Should be filled in Guntur Courts Only

## హంద్రీ-నీవాలో కృష్ణమ్మ పరవళ్లు చూసి

# నా మనసు పులకరిస్తోంది





- సీఎం చంద్రబాబు

- హంద్రీ-నీవా ప్రాజెక్టులో నీటి ప్రవాహంపై సీఎం చంద్రబాబు హర్షం
- రాయలసీమలోని 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యమన్న సీఎం
- రికార్డు సమయంలో కాల్వల విస్తరణ వల్లే ఇది సాధ్యమైందని వెల్లడి
- చివరి భూములకు కూడా నీరందించాలనే కల నెరవేరుతోందని వ్యాఖ్య
- రైతుల సంతోషం తమ సంకల్పానికి మరింత బలాన్నిస్తోందన్న చంద్రబాబు

**అమరావతి :** రాయలసీమకు జీవనాడి అయిన హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టులో కృష్ణా జలాల ప్రవాహంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు. ప్రాజెక్టులో కృష్ణమ్మ పరవళ్లు చూసి తన మనసు పులకరించిపోయిందని తెలిపారు. ఈ సీజన్‌లో ప్రాజెక్టు కింద ఉన్న చివరి భూములకు సైతం నీరందించాలనే తమ కల సాకారమవుతోందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లోని సుమారు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ప్రభుత్వం రికార్డు సమయంలో కాల్వల విస్తరణ పనులను చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ పనుల వల్లే ప్రస్తుతం హంద్రీ-నీవా కాల్వల్లో నీటి ప్రవాహం అత్యధిక సామర్థ్యంతో కొనసాగుతోందని పేర్కొన్నారు.ప్రతి ప్రాజెక్టును, ప్రతి చెరువును నింపి, చివరి ఆయకట్టు భూములను కూడా తడపాలన్నదే తమ ఆశయమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం కాల్వల్లోని నీటి ప్రవాహాలు రైతుల ఆశలు, ఆకాంక్షలను నెరవేరుస్తున్నాయని తెలిపారు. రైతుల ముఖాల్లో కనిపిస్తున్న సంతోషం, తమ ప్రభుత్వ సంకల్పానికి మరింత బలాన్ని చేకూరుస్తోందని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు.



## చిన్న పట్టణాలకూ ఐటీ... కేసీఆర్ విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న కేటీఆర్

- ఆదిలాబాద్ ఐటీ టవర్ నిర్మాణంపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ స్పందన
- చిన్న పట్టణాలకు కూడా ఐటీ విస్తరణను కొనసాగించాలని ప్రభుత్వానికి సూచన
- కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే టైర్-2 నగరాల్లో ఐటీ హబ్‌లకు శ్రీకారం
- స్థానిక యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా ఐటీ టవర్ల నిర్మాణం

**హైదరాబాద్ :** చిన్న పట్టణాలకు ఐటీ రంగాన్ని విస్తరించే విషయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన కృషిని కొనసాగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ ఆకాంక్షించారు. ఆదివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందిస్తూ, "కేసీఆర్ ప్రభుత్వ హయాంలో టైర్-2 నగరాలకు ఐటీని తీసుకెళ్లడం మా ప్రాధాన్యతగా ఉండేది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి కృషి చేస్తుందని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో నల్గొండ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, సిద్దిపేటతో పాటు ఆదిలాబాద్‌లోనూ ఐటీ హబ్‌లను ప్రారంభించామని ఆయన గుర్తుచేశారు. చిన్న, మధ్య

మిగతా 2లో

## బెంగళూరులో సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లతో కలిసి

# ప్రధాని మోదీ మెట్రో రైడ్

- బెంగళూరు ఎల్లో లైన్ మెట్రో ప్రారంభోత్సవంలో ఆసక్తికర దృశ్యం
- ప్రధాని మోదీతో సీఎం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ఆప్యాయ సంభాషణ
- మెట్రోలో ప్రధానికి ఇరువైపులా కూర్చుని ముచ్చటించిన కాంగ్రెస్ నేతలు
- రాజకీయ విమర్శలు పక్కనపెట్టి నవ్వుతూ కనిపించిన నేతలు
- సోషల్ మీడియాలో వైరల్ అయిన ఫొటోలు, వీడియోలు
- టెక్ హబ్ ఎలక్ట్రానిక్స్ సిటీని కలుపుతూ ఎల్లో లైన్ మెట్రో ప్రారంభం



**కర్ణాటక :** కర్ణాటక రాజధాని బెంగళూరులో ఆసక్తికర దృశ్యం ఆవిష్కృతమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తరచూ తీవ్ర విమర్శలు చేసే కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు... ఆయనతో ఎంతో ఆప్యాయంగా, నవ్వుతూ మాట్లాడటం విశేషం. బెంగళూరులో జరిగిన మెట్రో ప్రారంభోత్సవ వేడుక ఈ అరుదైన సన్నివేశానికి వేదికైంది. ఆదివారం నాడు బెంగళూరులో ఎల్లో లైన్ మెట్రో సేవల ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌వీ రోడ్ మెట్రో స్టేషన్‌లో ప్రధానికి స్వాగతం పలికిన సీఎం సిద్ధరామయ్య.. పుష్పగుచ్ఛం అందిస్తూ ఆయన చేతిని పట్టుకుని ఆప్యాయంగా పలకరించారు. ఇక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అయితే, ప్రాజెక్టు వివరాలను ప్రధానికి ఎంతో ఉత్సాహంగా వివరించారు. కార్యక్రమం పూర్తయ్యాక ముగ్గురు నేతలు కలిసి కొత్త మెట్రో రైలులో ప్రయాణించారు.

2



## ట్రంప్‌పై పరోక్ష వ్యాఖ్యలతో

# విరుచుకుపడిన రాజ్‌నాథ్ సింగ్

- భారత్ ఎదుగుదలను ఓర్వలేక కుట్రలు చేస్తున్నారంటూ రాజ్ నాథ్ సింగ్ ఫైర్
- భారత్ అభివృద్ధిని జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శలు
- భారత్ ఎదగకుండా ఏ శక్తీ అడ్డుకోలేదని స్పష్టీకరణ

**న్యూఢిల్లీ:** భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. భారత వస్తువులపై 25 శాతం సుంకం విధించిన నేపథ్యంలో, కొన్ని దేశాలు భారత ఆర్థిక పురోగతిని అసూయతో చూస్తూ, దాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. "కొందరు 'బాస్'లు భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న వేగాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. మనమే అందరికీ బాస్ అయితే, భారత్ ఇంత వేగంగా ఎలా అభివృద్ధి చెందుతోందని వారు అనుకుంటున్నారు?" అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని రైసెన్ జిల్లా, ఉమరియా గ్రామంలో బీఈఎంఎల్ (BEML) కొత్త యూనిట్‌కు శంకుస్థాపన చేసిన సందర్భంగా రాజ్ నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "కొన్ని దేశాలు

మిగతా 2లో

## పుతిన్ మైండ్‌గేమ్.. అమెరికా గూఢచార సంస్థకు ఇరకాటం!

- అమెరికాకు షాకిచ్చిన రష్యా అధ్యక్షుడు పుతిన్
- సీఐఏ ఉన్నతాధికారిణి కుమారుడికి 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' పతకం
- రష్యా తరపున ఉక్రెయిన్ యుద్ధంలో మరణించాడని ప్రకటన
- ట్రంప్ ప్రత్యేక దూత స్టీవ్ విట్కాఫ్‌కు పతకాన్ని అందజేత
- ఇది పుతిన్ మైండ్‌గేమ్ అని భావిస్తున్న విశ్లేషకులు
- యువకుడికి మానసిక సమస్యలున్నాయని తెలిపిన సీఐఏ

2లో



## ఆనాడు సాయం.. నేడు ప్రయోగం.. అమెరికా శాటిలైట్‌తో ఇస్రో సరికొత్త చరిత్ర

- 6,500 కేజీల కమ్యూనికేషన్ శాటిలైట్ ప్రయోగానికి ఏర్పాట్లు పూర్తి
- రాబోయే రెండు నెలల్లోనే ప్రయోగం ఉంటుందని ఇస్రో ఛైర్మన్ వెల్లడి
- ఒకప్పుడు అమెరికా నుంచి రాకెట్ తీసుకున్న భారత్.. నేడు ఆ దేశ శాటిలైట్‌నే ప్రయోగిస్తోంది
- ఇటీవలే నిసార్ మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన భారత అంతరిక్ష సంస్థ
- ఇప్పటికే 34 దేశాలకు చెందిన 433 శాటిలైట్లను ప్రయోగించిన ఇస్రో

2లో



## మంగళగిరిలో జనసేన పార్టీ కార్యాలయంలోని హెలిప్యాడ్‌లో దిగిన తెలంగాణ మంత్రులు

- వివాహ కార్యక్రమం కోసం మంగళగిరి వచ్చిన తెలంగాణ మంత్రులు
- జనసేన పార్టీ కార్యాలయం హెలిప్యాడ్‌లో దిగిన హెలికాప్టర్
- ఉప ముఖ్యమంత్రి భట్టి బృందానికి పవన్ కల్యాణ్ తరపున స్వాగతం
- స్వాగతం పలికిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ హరిప్రసాద్
- తిరుగు ప్రయాణంలో మంత్రులకు కొండపల్లి బొమ్మలు బహూకరించిన జనసేన నేతలు
- భట్టితో పాటు మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొంగులేటి తదితరుల హాజరు



2లో

### బెంగళూరులో సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లతో కలిసి

# ప్రధాని మోదీ మెట్రో రైడ్

ఆర్‌వీ రోడ్ స్టేషన్ నుంచి బొమ్మనహళ్లి వరకు సాగిన 19.15 కిలోమీటర్ల ఈ ప్రయాణంలో ప్రధాని మోదీకి ఇరువైపులా సిద్ధరామయ్య, శివకుమార్‌లు కూర్చున్నారు. ప్రయాణమంతా ముగ్గురూ ఎంతో సరదాగా ముచ్చటించుకున్నారు. డీకే శివకుమార్ మెట్రో రైలు నుంచి బయటకు చూపిస్తూ ప్రధానికి పలు విషయాలు వివరిస్తున్న దృశ్యాలు కనిపించాయి. నేతల మధ్య నవ్వులు విరిశాయి. రాజకీయ వైరాన్ని పక్కనపెట్టి వారు ఇలా కలిసిపోయి ముచ్చటించుకోవడం చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి.

ఈ కార్యక్రమానికి ముందు ప్రధాని మోదీ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి టికెట్ కొనుగోలు చేశారు. అనంతరం ఎల్లో లైన్ మెట్రో సేవలకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ మార్గం బెంగళూరు సెంట్రల్ డిస్ట్రిక్ట్‌ను టెక్ హబ్ అయిన ఎలక్ట్రానిక్స్ సిటీతో కలుపుతుంది. ప్రధానితో పాటు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 16 మంది విద్యార్థినులు, 8 మంది చిన్నారులు, 8 మంది మెట్రో కార్మికులకు ఈ రైలులో ప్రయాణించే అవకాశం దక్కింది. ప్రయాణంలో వారితో కూడా ప్రధాని ముచ్చటించారు.



# పుతిన్ మైండ్‌గేమ్.. అమెరికా గూఢచార సంస్థకు ఇరకాటం!

**అమెరికా :** అంతర్జాతీయ రాజకీయాల్లో తనదైన శైలితో ప్రత్యర్థులకు చుక్కలు చూపే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, తాజాగా అమెరికాను ఇరుకునపెట్టేలా సంచలన ఎత్తుగడ వేశారు. అమెరికా గూఢచార సంస్థ సీఐఏ డిప్యూటీ డైరెక్టర్‌నే లక్ష్యంగా చేసుకుని ఆయన ఆడిన మైండ్‌గేమ్‌తో వాషింగ్టన్ వర్గాలు దిగ్భ్రాంతికి గురయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తరఫున ప్రత్యేక దూతగా క్రెమ్లిన్‌కు వచ్చిన స్టీవ్ విట్కాఫ్‌తో సమావేశమైన పుతిన్, ఓ అనూహ్య బహుమతిని ఆయన చేతికి అందించి కలకలం రేపారు. అమెరికా గూఢచార సంస్థ సీఐఏ డిప్యూటీ డైరెక్టర్ జూలియన్ గల్లినా కుమారుడైన మైఖేల్ గ్లోస్‌కు 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' పతకాన్ని బహూకరిస్తున్నట్లు పుతిన్ ప్రకటించారు. ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరపున పోరాడుతూ మైఖేల్ వీరమరణం పొందాడని, ఆయన ధైర్యసాహసాలకు గుర్తుగా ఈ పతకాన్ని అందజేస్తున్నామని తెలిపారు. ఈ పతకాన్ని జూలియన్‌కు చేరవేయాలని విట్కాఫ్‌ను పుతిన్ కోరారు. ఈ చర్యతో అమెరికా గూఢచార వర్గాల్లోనే అనుమానాలు రేకెత్తించాలని, అమెరికాను ఆత్మరక్షణలోకి నెట్టాలని పుతిన్ ప్రయత్నించినట్లు స్పష్టమవుతోంది. ఈ సంఘటన వెనుక పుతిన్ ఉద్దేశం అమెరికా సీఐఏ ఉన్నతాధికారిణి కుమారుడు రష్యా పక్షాన యుద్ధంలో పాల్గొన్నాడనే ప్రశ్నలను లేవనెత్తడమేనని నిపుణులు అనుమానిస్తున్నారు. మైఖేల్ గ్లోస్ గతంలో సోషల్ మీడియాలో రష్యాకు మద్దతుగా పోస్టులు పెట్టాడని, మాస్కోలో ఉన్న చిత్రాలు కూడా బయటకు వచ్చాయని సమాచారం. అతడు 2024 ఏప్రిల్‌లో తూర్పు ఐరోపాలో మరణించినట్లు వార్తలొచ్చాయి. మైఖేల్ మృతదేహం అమెరికాకు చేరిన తర్వాత, 2025 ఏప్రిల్‌లో సీఐఏ ఓ ప్రకటన విడుదల చేసింది. మైఖేల్ మరణానికి, జాతీయ భద్రతకు ఎలాంటి సంబంధం లేదని, అతడు కొంతకాలంగా మానసిక సమస్యలతో బాధపడుతున్నాడని ఆ ప్రకటనలో పేర్కొంది.

పుతిన్ ఇచ్చిన పతకాన్ని విట్కాఫ్ స్వీకరించారా లేదా అనే దానిపై స్పష్టత లేదు. ఈ ఘటనపై అటు రష్యా గానీ, ఇటు అమెరికా, సీఐఏ లేదా విట్కాఫ్ వర్గాలు గానీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. కేవలం అమెరికాను రెచ్చగొట్టేందుకే పుతిన్ ఈ చర్యకు పాల్పడ్డారని అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఆనాడు సాయం.. నేడు ప్రయోగం..

# అమెరికా శాటిలైట్‌తో ఇస్రో సరికొత్త చరిత్ర

ఒకప్పుడు చిన్న రాకెట్ కోసం అగ్రరాజ్యం అమెరికా వైపు చూసిన భారత్, ఇప్పుడు అదే అమెరికాకు చెందిన భారీ ఉపగ్రహాన్ని తన సొంత గడ్డపై నుంచి నింగిలోకి పంపే స్థాయికి ఎదిగింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) త్వరలో ఈ చరిత్రాత్మక ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఇటీవల నాసా-ఇస్రో సంయుక్త 'నైసర్' మిషన్‌ను విజయవంతం చేసిన ఉత్సాహంతో, మరో కీలక ఘట్టానికి నాంది పలుకుతోంది.

చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. రాబోయే రెండు నెలల్లో అమెరికాకు చెందిన 6,500 కిలోల బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌ను భారత రాకెట్ ద్వారా ప్రయోగించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గతాన్ని గుర్తుచేసుకుంటూ, భారత అంతరిక్ష ప్రస్థానంలోని అద్భుతమైన పురోగతిని వివరించారు. "ఆరు దశాబ్దాల క్రితం అమెరికా నుంచి మనం ఓ చిన్న రాకెట్‌ను అందుకున్నాం. కానీ ఇప్పుడు, అదే అమెరికా తయారు చేసిన భారీ ఉపగ్రహాన్ని మన రాకెట్ తో, మన భూభాగం నుంచి ప్రయోగించబోతున్నాం. ఇది ఎంతటి అద్భుతమైన ప్రగతి?" అని ఆయన వ్యాఖ్యానించారు.

1963లో ఇస్రో ప్రస్థానం ప్రారంభమైనప్పుడు, అభివృద్ధి చెందిన దేశాల కన్నా భారత్ సాంకేతికంగా వెనుకబడి ఉండేది. ఆ ఏడాది నవంబర్ 21న అమెరికా అందించిన చిన్న రాకెట్ ప్రయోగంతోనే భారత అంతరిక్ష కార్యక్రమానికి బీజం పడింది. ఆ తర్వాత 1975లో కూడా అమెరికా శాటిలైట్ డేటా సహాయంతోనే ఇస్రో దేశంలోని 2,400 గ్రామాల్లో టెలివిజన్ల ద్వారా 'మాస్ కమ్యూనికేషన్' ప్రయోగాన్ని విజయవంతం చేసింది. ఇటీవల జూలై 30న ఇస్రో, నాసా సంయుక్తంగా రూపొందించిన నైసర్ (నాసా-ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్) ఉపగ్రహాన్ని జీఎస్ఎల్‌వి-ఎఫ్16 రాకెట్ ద్వారా విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే. ఈ మిషన్ కచ్చితత్వంపై నాసా శాస్త్రవేత్తలు సైతం ఇస్రో పనితీరును ప్రశంసించారు. "ఈ విజయంతో మనం అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిచాం" అని నారాయణన్ పేర్కొన్నారు.

ఒకప్పుడు శాటిలైట్ టెక్నాలజీ లేని స్థాయి నుంచి, గడిచిన 50 ఏళ్లలో ఇస్రో అప్రతిహత ప్రగతిని సాధించింది. ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను తన సొంత రాకెట్ల ద్వారా విజయవంతంగా ప్రయోగించి, ప్రపంచ అంతరిక్ష వాణిజ్యంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.

## అసలు మునగాకులను ఎలా తినాలి..?

# వీటిలో ఏమేం లాభాలు కలుగుతాయి..?



కూరగాయలు, ఆకుకూరలు అంటే మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నవే కనిపిస్తాయి. కానీ మన చుట్టూ పరిసరాల్లో ఉండే వాటి గురించి అంతగా ఆలోచించం. నిజానికి అలాంటి కూరగాయలు లేదా ఆకుకూరల్లోనే అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అలాంటి వాటిల్లో మునగాకులు కూడా ఒకటి అని చెప్పవచ్చు. వీటిని బయట మార్కెట్‌లో విక్రయించరు.

అలా అని చెప్పి వీటిని తినకూడదు అని కాదు, తినవచ్చు, కానీ వాటిని తినాలని చెప్పి చాలా మందికి అవగాహన లేదు, ఆయుర్వేదం దీని గురించి చాలా స్పష్టంగా వివరించింది. మునగాకులు ఏకంగా 300కు పైగా రోగాలను నయం చేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతుంటారు. అయితే మునగాకులు ఆరోగ్యకరమైనవి అని తెలుసు కానీ వాటిని ఎలా తినాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు ఆయుర్వేద వైద్యులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**మునగాకుల పొడి..** మునగాకులను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని ఉపయోగించవచ్చు. దీన్ని మీరు రోజూ తాగే జ్యూస్‌లలో, స్మూతీల వంటి వాటిలో కలిపి తీసుకోవచ్చు. రోజుకు 1 నుంచి 2 టీస్పూన్ల మునగాకు పొడిని వాడితే సరిపోతుంది. ఒక గ్లాస్ యాపిల్ లేదా నారింజ పండ్ల జ్యూస్‌లోనూ ఈ పొడిని కలిపి తీసుకోవచ్చు. సలాడ్స్, రోస్ట్ చేయబడిన కూరగాయలు, పాస్తా, కోడిగుడ్లపై ఈ పొడిని చల్లి తినవచ్చు. సూప్‌లు, చారు, రసం వంటి వాటిల్లోనూ కలిపి తీసుకోవచ్చు. మునగాకుల పొడితో టీ తయారు చేసి తాగవచ్చు. వేడి నీటిలో మునగాకుల పొడిని కలిపి 5 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత నీటిని వడకట్టి అందులో రుచికోసం తేనె, నిమ్మరసం కలిపి తాగవచ్చు. మీరు తినే గోధుమ బ్రెడ్ వంటి వాటిపై కూడా ఈ పొడిని చల్లి తినవచ్చు. పెరుగు, ఓట్‌మీల్, చియా విత్తనాలతోనూ కలిపి తినవచ్చు.

**మునగాకులు..** మీరు తినే సలాడ్స్‌లో మునగాకులను నేరుగా కలిపి తినవచ్చు. రోజూ చేసుకునే కూరల్లోనూ మునగాకులను కొద్దిగా వేయవచ్చు. సూప్‌లలోనూ మునగాకులను వేసి తీసుకోవచ్చు. ఈ విధంగా మునగాకులను లేదా వాటి పొడిని తీసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. అయితే పొడి రూపంలో తీసుకుంటే 1 లేదా 2 టీస్పూన్లకు మించకూడదు. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ సంభవించే అవకాశాలు ఉంటాయి. ఇక మునగాకుల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి. మునగాకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఈ ఆకుల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును పెంచడంతోపాటు రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారేలా చేస్తుంది. పాలు, పాలకూర వంటి వాటి కన్నా మునగాకుల్లోనే కొన్ని వందల రెట్ల క్యాల్షియం ఎక్కువగా ఉంటుంది.

**లాభాలు..** మునగాకుల్లో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. మునగాకుల్లో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీ అదుపులో ఉండేలా చేస్తుంది.

ఈ ఆకుల్లోని మెగ్నిషియం కండరాలను ప్రశాంత పరుస్తుంది. దీంతో కండరాల నొప్పులు తగ్గిపోతాయి. రాత్రి పూట పిక్కలు పట్టుకుపోకుండా ఉంటాయి. మునగాకుల్లో క్వర్సెటిన్, క్లోరోజెనిక్ యాసిడ్, బీటా కెరోటిన్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రాకుండా నివారిస్తాయి. కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు రోజూ మునగాకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ ఆకులను తినడం వల్ల లేదా పొడిని వాడడం వల్ల షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా మునగాకులను తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# మలబద్ధకంతో ఇబ్బందులు పడుతున్నారా..? ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటించండి..!

ప్రస్తుతం చాలా మంది మలబద్ధకం సమస్యతో బాధపడుతున్నారు. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అవకపోవడం, మసాలాలు, నాన్ వెజ్ అధికంగా తినడం, ఫైబర్ లేని ఆహారాలను అధికంగా తినడం, డయాబెటిస్, థైరాయిడ్ వంటి సమస్యలు ఉండడం, పలు రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతుండడం, మెడిసిన్లను వాడడం వంటి కారణాల వల్ల చాలా మందికి మలబద్ధకం వస్తోంది. దీని నుంచి ఎలా బయట పడాలో తెలియక చాలా మంది అవస్థ పడుతున్నారు. అయితే మలబద్ధకం సమస్యను నిర్లక్ష్యం చేస్తే అది పైల్స్‌కు దారి తీస్తుంది. కనుక ఈ సమస్య ఉన్నవారు దాన్నుంచి బయట పడే ప్రయత్నం చేయాలి. అందుకు గాను కొన్ని చిట్కాలు అద్భుతంగా పనిచేస్తాయి. మలబద్ధకం ఉన్నవారు మెడిసిన్లను వాడాల్సిన పనిలేకుండా కొన్ని సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే ఆ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. ఇక ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఆలివ్ ఆయిల్..** రోజూ ఉదయం పరగడుపునే 1 టీస్పూన్ ఆలివ్ ఆయిల్‌ను సేవిస్తుండాలి. దీంతో పేగుల్లో మలం కదలికలు సులభతరం అవుతాయి. మలబద్ధకం తగ్గుతుంది. సుఖ విరేచనం అవుతుంది. ఆలివ్ ఆయిల్ లాగే నెయ్యి కూడా బాగానే పనిచేస్తుంది. దీన్ని ముందు రోజు రాత్రి కాస్త వేడి చేసి ఒక టీస్పూన్ మోతాదులో తాగవచ్చు. లేదా ఉదయం పరగడుపునే కూడా సేవించవచ్చు. దీంతోనూ మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. రాత్రిపూట నిద్రకు ముందు ఒక టీస్పూన్ కొబ్బరినూనె లేదా ఆముదాన్ని కాస్త వేడి చేసి తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. మలబద్ధకాన్ని తగ్గించేందుకు ఈ చిట్కాలు కూడా అద్భుతంగానే పనిచేస్తాయి. అలాగే రాత్రి పూట ఆహారంలో పెరుగు లేదా మజ్జిగను తీసుకోవాలి. ఇవి ప్రో బయోటిక్ ఆహారాలు. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా మలబద్ధకం నుంచి బయట పడవచ్చు.

**గోరు వెచ్చని నీరు..** ఉదయం పరగడుపునే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా నిమ్మరసం కలిపి తాగుతున్నా కూడా మలబద్ధకం తగ్గుతుంది. ఈ మిశ్రమం జీర్ణ వ్యవస్థను శుభ్రంగా మారుస్తుంది. పేగుల్లో ఉండే వ్యర్థాలను బయటకు పంపుతుంది. దీంతో సమస్య తగ్గిపోతుంది. అలాగే రాత్రిపూట పాలలో కొద్దిగా మిరియాల పొడిని కలిపి తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. రాత్రి పూట భోజనం చేసిన అనంతరం లేదా నిద్రకు ముందు ఒక కప్పు బొప్పాయి పండు ముక్కలను తినాలి. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలకు బొప్పాయి పండు ఔషధంగా పనిచేస్తుంది. మునగాకులను రోజువారి ఆహారంలో భాగం చేసుకున్నా ఉపయోగం ఉంటుంది. మునగాకులను కూరగా, పప్పుగా చేసుకుని తినవచ్చు. లేదా ఈ ఆకులను ఎండబెట్టి పొడి చేసి దాన్ని రోజూ మీరు తినే ఆహారాల్లో కలిపి తీసుకోవచ్చు. దీంతోనూ జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఫైబర్ ఉండే ఆహారాలు..** ఓట్‌మీల్, బీన్స్, యాపిల్స్, క్యారెట్లు, బార్లీ, తృణ ధాన్యాలు, నట్స్, ఆకుపచ్చని కూరగాయలు, ఆకుకూరలు, కివిలు, పాలకూర, మొలకలు, శనగలు, పప్పు దినుసులు, చియా విత్తనాలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్ధకం తగ్గేలా చేస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. రోజూ తగినన్ని నీళ్లను తాగకపోవడం వల్ల కూడా మలబద్ధకం ఏర్పడుతుంది. కనుక రోజుకు కనీసం 8 గ్లాసుల నీళ్లను అయినా తాగాల్సి ఉంటుంది. దీని వల్ల పేగుల్లో ఆహారం కదలికలు సరిగ్గా ఉంటాయి. మలబద్ధకం తగ్గిపోతుంది. అలాగే రోజూ గోరు వెచ్చని నీళ్లను తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. యాపిల్ జ్యూస్, సూప్‌లు, కొబ్బరి నీళ్లను తాగుతున్నా కూడా మలబద్ధకం నుంచి బయట పడవచ్చు. ఇలా పలు చిట్కాలను పాటిస్తే సులభంగా మలబద్ధకం తగ్గిపోతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

## చిన్న పట్టణాలకూ ఐటీ...

# కేసీఆర్ విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న కేటీఆర్

తరహా ఐటీ కంపెనీలకు ప్లగ్-అండ్-ప్లే సౌకర్యాలు కల్పించడం, స్టార్టప్ వాతావరణాన్ని ప్రోత్సహించడం, టాస్క్ కేంద్రాల ద్వారా నైపుణ్యాభివృద్ధి అందించడం తమ లక్ష్యమని వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదిలాబాద్ ఐటీ టవర్‌ను రూ. 40 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేసింది. నిర్మాణ వ్యయం రూ. 58 కోట్లకు పెరిగినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేసి పనులను కొనసాగిస్తోంది. ఈ టవర్ పూర్తయితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని భావిస్తున్నారు. సుమారు 68,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ జీ+4 భవనంలో 635 మంది ఉద్యోగులు పనిచేసేందుకు వీలుంటుంది. మూడు షిఫ్టుల్లో కలిపి దాదాపు 1,900 మందికి ఉపాధి లభించనుంది.

టైర్-2 నగరాల్లోని ఐటీ టవర్లలో పూర్తిస్థాయిలో కంపెనీలు కార్యకలాపాలు ప్రారంభించేలా చూసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కంపెనీలను ఆకర్షించేందుకు మెరుగైన రోడ్లు, 24 గంటల విద్యుత్, ఫైబర్ కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఐటీ అభివృద్ధిని కేవలం హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా, రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# మంగళగిరిలో జనసేన పార్టీ కార్యాలయంలోని హెలిప్యాడ్‌లో దిగిన తెలంగాణ మంత్రులు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక వాతావరణానికి అద్దం పట్టే ఆసక్తికర పరిణామం ఆదివారం మంగళగిరిలో చోటుచేసుకుంది. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు ఓ వివాహ వేడుకకు హాజరయ్యేందుకు ప్రత్యేక హెలికాప్టర్‌లో మంగళగిరి వచ్చారు. వారు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ నేరుగా జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ల్యాండ్ అయింది. ఆదివారం ఉదయం జరిగిన ఈ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి ఉన్నారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తరఫున శాసనమండలిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పి. హరిప్రసాద్, ఇతర జనసేన నాయకులు తెలంగాణ మంత్రులకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం వారంతా మంగళగిరిలో ఏర్పాటు చేసిన ప్రైవేటు కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమం ముగిసిన తర్వాత తెలంగాణ మంత్రులు తిరుగు ప్రయాణమయ్యేందుకు తిరిగి జనసేన కార్యాలయ ప్రాంగణానికి చేరుకున్నారు. తిరుగు ప్రయాణంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా వారితో కలిశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా పంపిన, తెలుగు సంస్కృతికి ప్రతీకలైన కొండపల్లి బొమ్మల జ్ఞాపికలను తెలంగాణ మంత్రులకు బహూకరించి జనసేన నాయకులు వీడ్కోలు పలికారు.

# పాకిస్థాన్ గుండెల్లో గుబులు పుట్టించిన 'ఆపరేషన్ సిందూర్'..

## బయటపడ్డ కీలక విషయాలు

- ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌కు చెందిన 6 విమానాలు కూల్చివేత
- ఐదు ఫైటర్ జెట్లు, ఒక భారీ నిఘా విమానం ధ్వంసం
- వెల్లడించిన భారత వాయుసేన చీఫ్ అమర్ ప్రీత్ సింగ్
- పహల్గామ్ దాడికి ప్రతీకారంగానే ఈ ఆపరేషన్
- కీలక పాత్ర పోషించిన ఎస్-400 వాయు రక్షణ వ్యవస్థ
- వంద మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు వెల్లడి



**బెంగళూరు :** సరిహద్దు ఆవల నుంచి ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి గుణపాఠం చెప్పినట్టు భారత వాయుసేన (ఐఏఎఫ్) చీఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా పాకిస్థాన్‌కు చెందిన ఆరు విమానాలను కూల్చివేసినట్టు ఆయన ధ్రువీకరించారు. ఇందులో ఐదు ఫైటర్ జెట్‌లతో పాటు అత్యంత కీలకమైన నిఘా విమానం (అవాక్స్ తరహాది) కూడా ఉందని తెలిపారు. బెంగళూరులో జరిగిన ఎయిర్ చీఫ్ మార్షల్ ఎల్.ఎం. కాత్రే స్మారకోపన్యాస కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన ఘటనకు ప్రతిస్పందనగా మే 7న 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించినట్టు ఆయన వివరించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకున్నామని, వంద మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టామని రక్షణ వర్గాలు వెల్లడించాయి.

ఈ ఆపరేషన్‌లో రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎస్-400 వాయు రక్షణ వ్యవస్థ కీలక పాత్ర పోషించిందని ఎయిర్ చీఫ్ మార్షల్ తెలిపారు. "మా ఎస్-400 వ్యవస్థ అద్భుతంగా పనిచేసింది. దాని పరిధి కారణంగా పాక్ విమానాలు మా గగనతలంలోకి చొచ్చుకురాలేకపోయాయి. సుమారు 300 కిలోమీటర్ల దూరంలోనే ఒక భారీ నిఘా విమానాన్ని కూల్చివేశాం. ఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించి సాధించిన అతిపెద్ద విజయం ఇదే" అని ఆయన అన్నారు.

ఉగ్రవాద శిబిరాలపై దాడులు ఎంత కచ్చితత్వంతో జరిగాయో తెలిపేందుకు, దాడులకు ముందు, ఆ తర్వాత తీసిన ఉపగ్రహ చిత్రాలను ఆయన ప్రదర్శించారు. జైషే మహమ్మద్ (జేఈఎం) ప్రధాన కార్యాలయమైన బహవల్పూర్‌పై జరిపిన దాడిలో పక్కనున్న భవనాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా లక్ష్యాన్ని మాత్రమే ధ్వంసం చేశామని ఆయన స్పష్టం చేశారు. నాలుగు రోజుల పాటు సాగిన ఈ ఆపరేషన్‌లో ఐఏఎఫ్‌తో పాటు ఆర్మీ, నేవీ కూడా సమన్వయంతో పనిచేశాయని తెలిపారు. బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్షిపణులు, డ్రోన్లు, ఇతర అధునాతన ఆయుధాలను సమర్థంగా ఉపయోగించడంతో పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. "ఇది కేవలం ప్రతీకార దాడి మాత్రమే కాదు.. కచ్చితత్వం, వృత్తి నైపుణ్యం, నిర్దిష్ట లక్ష్యంతో చేసిన ఆపరేషన్" అని ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్ భారత్ సైనిక సామర్థ్యాన్ని, వ్యూహాత్మక పటిమను మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
ఆదివారం 10 ఆగస్టు 2025

## రైతులందరూ రైతు భీమాకు దరఖాస్తు చేసుకోండి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10 (లక్ష్యం న్యూస్)**జిల్లాలోని మందమర్రి మండలంలోని రైతులందరూ త్వరితగతిన రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని జి కిరణ్మయి కోరారు. మందమర్రి మండలంలోని అమరవాది గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఆదివారం ఆమె, వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ కనకరాజు తో కలిసి కొత్తగా పట్టా పాస్ వచ్చిన పట్టదారుల నుండి రైతు భీమా దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కొత్త పట్టాదార్ రైతులు, జూన్ 5 వరకు పట్టా పాస్ పుస్తకం వచ్చిన వారికి, ఇంతవరకు రైతు భీమా చేసుకోని రైతులు మాత్రమే రైతు భీమా కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు భీమా దరఖాస్తు కొరకు దరఖాస్తు ఫారం, రైతు పట్టాదార్ పాస్ పుస్తకం నకలు కాపీ, రైతు ఆధార్ కార్డు నకలు కాపీ, నామిని ఆధార్ కార్డు నకలు కాపీ తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని రైతు వేదికలో సంప్రదించాలని సూచించారు. ఈ పథకంలో దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 13 చివరి తేదీ అని, రైతులందరూ గమనించి ఆగస్టు 12 వరకు దరఖాస్తు చేసుకుంటే, అధికారులకు పరిశీలించకుంటకు అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు అధికారులకు సహకరించి, త్వరగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## ఎర్నాకులం ట్రైన్ లో తనిఖీలు



**బాపట్ల ఆగష్టు 10 ( లక్ష్యం న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ఈగల్ చీఫ్ అకే రవికృష్ణ ఆదేశాలమేరకు బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచనలమేరకు మాదకద్రవ్యాల తనిఖీలలో భాగంగా ఆదివారం 2:00 గంటలకు బాపట్ల రైల్వేస్టేషన్లో ఎర్నకుళం ట్రైన్ ను బాపట్ల నుండి ఒంగోలు వరకు ఎస్ బి ఎస్సై శ్రీనివాసరావు, బాపట్ల ఆర్పీఫ్ ఏఎస్సై శ్రీనివాస రావు, చీరాల జిఆర్పి ఎస్ఐ కొండయ్య, బాపట్ల జి ఆర్ పి ఎస్ కానిస్టేబుల్స్, పావని, స్వప్న, డాగ్ స్క్వాడ్ టీం రత్నాకర్,బాపట్ల పట్టణ పోలీసులు ఏఎస్సై నీలంబరం, తిరపతమ్మ, కొండయ్య, రాజు,ఈగల్ టీం దుర్గాప్రసాద్, సురేష్ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.

## పురపాలక సంఘం పరిధిలోని అపార్ట్మెంట్లు పరిశీలన



**బాపట్ల ఆగష్టు 10( లక్ష్యం న్యూస్)**బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని అపార్ట్మెంట్లను మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఈ రోజు ఉదయం పరిశీలించారు. అపార్ట్మెంట్ల కు సంబంధించి త్రాగునీటి సరఫరా విషయమై నీటి పన్నుల బకాయిలు ఏమైనా ఉన్నవా లేదా సమయానికి అన్ని బకాయిలను చెల్లిస్తున్నారా అనే విషయాలను గూర్చి ఇంజనీరింగ్ విభాగ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అపార్ట్మెంట్ల త్రాగునీటి కమర్షియల్ మీటర్ల జాబితాను కమిషనర్ గారు తనిఖీ చేశారు.పట్టణంలోని అన్ని అపార్ట్మెంట్లు యజమానుదారులు సక్రమంగానే నీటి పన్నులు చెల్లిస్తున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. పన్నుల బకాయిలు చెల్లించని నీటి కనెక్షన్లను సత్వరమే తొలగించాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు.అక్రమ నీటి కనెక్షన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. త్రాగునీటి సరఫరా విషయమై ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో వార్డుల నందు పర్యటించి నీటి పరీక్షలను నిర్వహించాలని స్వచ్ఛమైన త్రాగునీరును పట్టణ ప్రజలకు సరఫరా చేయాలని సూచించారు. పైపుల లీకేజీలను గుర్తించి సత్వరమే సరిచేయాలని ఆదేశించారు. వారి వెంట ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది పురపాలక సిబ్బంది ఉన్నారు.

# వైసీపీకి ఎవరూ భయపడరు. జగన్ బెదిరింపుల్ని ప్రజలే అసహ్యించుకుంటున్నారు : ప్రత్తిపాటి

**- రెండు జడ్పీటీసీల్లో కూటమిఅభ్యర్థులే గెలుస్తారని వైసీపీకి అర్థమైంది.**
**- అందుకే ఎన్నికలు ఆపాలన్న దురుద్దేశంతో వైసీపీనేతలే తగవులాడుకుంటున్నారు**
**- రౌడీరాజ్యం..దోపిడీ దొంగలు వద్దు.. మంచిపాలనే ముద్దని ప్రజలు అంటున్నారు**
**- మూడోరోజు ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో మాజీమంత్రి ప్రత్తిపాటి**
**- ప్రచారానంతరం ఒంటిమిట్ట కోదండరామయ్యను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి.**



**చిలకలూరిపేట ఆగస్టు 10 (లక్ష్యం న్యూస్):**పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల్లో ప్రజలు ఏకపక్షంగా కూటమిఅభ్యర్థుల్నే గెలిపించడానికి సిద్ధమయ్యారనే నిజం వైసీపీకి అర్థమైందని, దాంతో ఎలాగైనా ఎన్నికలు ఆపాలన్న దురుద్దేశంతో ఆ పార్టీనేతలు వారిలో వారే తగవులాడుకుంటూ, ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా చివరిరోజు మంత్రి ఎన్.ఎండీ. ఫరూక్, మాజీమంత్రి..ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబుతోకలిసి ప్రత్తిపాటి జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ కరపత్రాలు పంచుతూ.. కూటమిప్రభుత్వ ఏడాది సుపరిపాలనను ప్రజలకు తెలియచేస్తూ నేతలు కూటమిఅభ్యర్థి అద్దలూరి ముద్దుకృష్ణారెడ్డి తరుపున ఉధృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు

**చంద్రబాబు నాయకత్వాన్ని కాపాడుకోవాలన్నదే ప్రజల ఆలోచన**

తమకు మంచిచేస్తున్న కూటమిప్రభుత్వం పక్షానే నిలవాలని ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చేశారన్న ప్రత్తిపాటి, అరాచకాలు, రౌడీయిజం. దోపిడీలు చేసే పార్టీలు మాకు వద్దని ఖరాకండిగా తేల్చిచెబుతున్నారన్నారు.మంత్రి ఫరూక్.. తాను చేపట్టిన ఇంటింటి ప్రచారంలో చంద్రబాబు నాయకత్వాన్ని ఎలా కాపాడుకోవాలనే ఆలోచనలోనే ప్రజలు ఉన్నట్టు స్పష్టంగా అర్థమైందని ప్రత్తిపాటి చెప్పారు.జగన్ బెదిరింపు ధోరణిని ప్రజలే తప్పుపడుతున్నారు.జగన్ మాజీ ముఖ్యమంత్రిలా ఆలోచించడం లేదన్న ప్రత్తిపాటి.. తాము అధికారంలోకి వస్తే దౌర్జన్యాలు చేస్తాం.. అంతుచూస్తామని బెదిరించడం దేనికి సంకేతమో ఆయనే ఆలోచించుకోవాలని ప్రత్తిపాటి సూచిచాంరు. జగన్ బెదిరింపు ధోరణిని ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. తాము అధికారంలోకి వస్తామని.. మా బుక్ ఎలా ఉంటుందో చూపిస్తామంటూ సమర్థవంతంగా పనిచేసే అధికారయంత్రాంగాన్ని జగన్ భయపెట్టాలని చూస్తున్నాడన్నారు. జగన్ బెదిరింపులకు ఎవరూ భయపడేదిలేదన్న ప్రత్తిపాటి.. గతంలో ఒక్కఛాన్స్ అని నమ్మినందుకు తామెంత నష్టపోయారో ప్రజలకు బాగా అర్థమైందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. చివరి రోజు ప్రచారం పూర్తయ్యాక మాజీమంత్రి ప్రత్తిపాటి టీడీపీ శ్రేణులతో కలిసి ఒంటిమిట్టలోని ప్రముఖ కోదండరామాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు ప్రత్తిపాటిని ఆలయ మర్యాదలతో స్వాగతించి, కోదండరామ స్వామి దర్శనం కల్పించి, తీర్థ ప్రసాదాలు అందించారు.

## ఎస్ వి యోగా సేవా కేంద్రం31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తెనాలి ఆగస్టు10(లక్ష్యం న్యూస్) శ్రీ వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం స్థాపించి31సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం స్థానిక గాంధీ నగర్ లోని శిరిడి సాయి వృద్ధాశ్రమంలో, నాజరుపేటలోని మన ఇల్లు వృద్ధాశ్రమంలో, బుర్రిపాలెం రోడ్ లోని మహాత్మా గాంధీ సేవా శాంతి ఆశ్రమంలో వృద్ధులకు, నిరుపేదలకు అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర యోగా కన్వీనర్ ముద్దా భక్తుని రమణయ్య మాట్లాడుతూ సంస్థ 1994 ఆగస్టు 10వ తేదీన మంగళగిరి ప్రధాన కేంద్రముగా స్థాపించబడి రాష్ట్రంలోని అనేక పట్టణాలలో, గ్రామాలలో మూడు లక్షల మందికి పైగా యోగా విద్యలో శ్రీ వెంకటేశ్వర యోగ సరోజ ఆధ్వర్యంలో శిష్యులచే యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానము, నేర్పించారు. యోగాతో పాటు సామాజిక సేవ తెనాలి శాఖ నుండి గత 25 సంవత్సరాలుగా అన్నదానము మానసిక వికలాంగులకు దుప్పట్లు దోమతెరలు, పేద విద్యార్థులకు స్కూలు ఫీజులు, పుస్తకాలు, బ్యాగులు, వృద్ధులకు దుప్పట్లు దోమతెరలు వంటి మూడు వేలకు పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించా మని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న యోగ కార్యక్రమాలను గుర్తించిన అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డాక్టర్ వెంకటేశ్వర గురూజీకి యోగా పురస్కారం అందించారని తెలిపారు. ఈ



కార్యక్రమంలో కొత్తమాసు నాగేంద్రరావు, రమాదేవి, జగదీశ్వరి పలువురు యోగా సాధకులు పాల్గొన్నారు. పెనుగొండ పీఠాధిపతి పూజ్యశ్రీ బాలస్వామి శ్రీ వెంకటేశ్వర యోగ సేవా కేంద్రం ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆశీస్సులు అందజేశారు.

## పేద మహిళలకు చీరల పంపిణీ..

మంగళగిరి ఆగస్టు 10 ( లక్ష్యం న్యూస్)మంగళగిరి ఇందిరా నగర్లో సిపిఐ సీనియర్ నాయకులు స్వర్గీయ వుడతా శ్యామసుందరరావు వర్ధంతిని పురస్కరించుకొని టీడీపీ శాశ్వత సభ్యులు వుడతా శ్రీనివాసరావు(బీరువాల శీను) అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు చీరలు పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వర్గీయ శ్యామసుందరరావు చిత్రపటానికి వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ శ్యామసుందరరావు సిపిఐ నాయకుడిగా ఆనాడు ఇందిరా నగర్ ఏర్పాటులో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేశారన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలతో పాటు, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో పని చేశారన్నారు. తల్లిదండ్రులు గతించిన తర్వాత వారిని మరిచిపోతున్న తరుణంలో శ్యామసుందరరావు పేరు మీద ఆయన కుమారులు పేద మహిళలకు చీరలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ, పట్టణ కార్యదర్శులు చిన్ని తిరుపతయ్య, అన్నవరపు ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ , వివిధ పార్టీల నాయకులు అన్నం నాగబాబు, కంచర్ల కాశయ్య, జొన్నాదుల రామాంజనేయులు, వుడతా వెంకటేశ్వరరావు, హరి ప్రసాద్, కోలా వీరాంజనేయులు, అందే నాగ ప్రసాద్, మునగపాటి వెంకటేశ్వరరావు, గోసాల రాఘవ, తిరువీధుల కిరణ్ తదితరులు.







తాడికొండ,ఆగస్టు10(లక్ష్యం)మండల కేంద్రమైన తాడికొండ శివాలయం వీధి నందు గల తాడికొండ భవాని పీఠం వారి భవాని క్షేత్రము తాడికొండ శివారు బడేపురం కొండ దిగువన గల క్షేత్రంలో కొలువైన విజయ భవాని అమ్మవారికి తాడికొండ భవాని పీఠం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రావణమాస పుష్పయాగ మహోత్సవ పూర్ణాహుతి మహోత్సవం ఆదివారం అంగ రంగ వైభవంగా జరిగింది. విఘ్నేశ్వర పూజ,అమ్మవారికి విశేష పూజ, గంగా ఉమా సహిత ఉమామహేశ్వర స్వామి వారి పంచామృతాభిషేకం, గంగా ఉమా సహిత ఉమా మహేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణం జరిగాయి.ఈ కార్యక్రమంలో భవాని పీఠ వ్యవస్థాపకులు గురూజీ దంపతులు,భవాని పీఠ వేద పండితులు బాలాజీ శర్మ,భవాని పీఠ పోషకులు దమ్మాలపాడుకు చెందిన భవిరిశెట్టి వెంకటేశ్వర్లు ధర్మపత్ని పద్మావతి,హైదరాబాద్ కు చెందిన నవీన్ ధర్మపత్ని హరిత, హైదరాబాదుకు చెందిన చంద్రశేఖర్,చందు,శ్రీమతులు లక్ష్మి సామ్రాజ్యం,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.చివరిగా అన్నప్రసాద వితరణ జరిగింది.

## అంకమ్మ తల్లి అమ్మ వారికి బంగారు గాజులు, రూపు సమర్పణ .



దాచేపల్లి, ఆగస్టు 10 (లక్ష్యం న్యూస్). పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లో వేంచేసి యున్న శ్రీ అంకమ్మ తల్లి అమ్మ వారికి పట్టణానికి చెందిన ఇరువురు భక్తులు సుమారు రూ.1.75 లక్షల విలువైన బంగారు గాజులు, రూపు సమర్పించారు.దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని నారాయణపురం కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు తోట వెంకటేశ్వర్లు, దాచేపల్లి మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి టంటం శ్రీనివాసరావు ఇరువురు బంధువులు కలిసి శ్రీ అంకమ్మ తల్లి అమ్మ వారికి బంగారు గాజులు, రూపు సమర్పించారు.శ్రావణమాసం సందర్భంగా ఆదివారం పూజలు నిర్వహించి అమ్మవారికి అలంకరించారు.ఈ సందర్భంగా అలయ నిర్వాహకులు ఎలమల నరేష్ ఆధ్వర్యంలో తోట వెంకటేశ్వర్లు,టం టం శ్రీనివాసరావు,ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# బాపట్లలో గౌడ్ సమాజం సంబరాలు



బాపట్ల ఆగస్టు 10 ( లక్ష్యం న్యూస్)బాపట్ల పట్టణంలో ఈరోజు గౌడ్ సమాజం ఉత్సాహంతో మార్మోగింది.రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు 10 శాతం రాయితీ ప్రకటించిన సందర్భంగా బాపట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ గారు మాట్లాడుతూగీత కార్మిక సంక్షేమానికి ఇది చారిత్రాత్మక నిర్ణయంఅంటూ పలువురు గౌడ్ నాయకులు ప్రశంసల వర్షం కురిపించారు.

కార్మికుల చెమట చుక్క విలువ తెలిసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం సంవత్సరం కాలం పూర్తి చేసుకుని రాష్ట్రాన్ని దేశంలోనే ఆర్థిక అభివృద్ధి దిశగా పరుగులు తీస్తున్న ఈ తరుణంలో గీత కార్మికుల కోసం గౌడ్ ల నుంచి వృత్తిపరమైన అవకాశాన్ని ఇంకా పెంచాలి అని ఒక ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీకి అనాదిగా అండదండలనిస్తూ పునాదిగా నిలబడిన గౌడు సంఘీల కోసం మంచి చేయాలి వారి ఆర్థిక స్థితిగతులు ఇంకా మెరుగుపరిచే విధంగా మొన్నటికీ మొన్న వైన్ షాపుల్లో కూడా ప్రత్యేకంగా మళ్ళీ టెండర్లు పిలిచి అటెండర్లో పాల్గొనే ప్రక్రియ గౌడలకి కలసిన విధానం అలాగే ఇప్పుడు బారుపాలసి తీసుకొచ్చి సుమారుగా 850 పైచిలుకు షాపుల్లో రాష్ట్రం మొత్తం గౌడ సంఘీయులకే ఇవ్వాలి అని మన ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని తెలియజేశారు. సంవత్సరానికి పెట్టిన బార్ లైసెన్స్ అమౌంట్లో 50% డబ్బులకి ఈ లైసెన్స్ ఇచ్చే విధానం నిజంగా మన కార్మిక సంఘాలు గౌడ్లున్న కార్మిక సంఘాలు అలాగే కలుగీత కార్మిక సంఘాలు మన గౌడ్ సామాజిక వర్గం మొత్తం కూడా చాలా గొప్పగా అభివర్ణించాలి ఆనందపడాలి అని ఈ సందర్భంగా తెలియజేశారు.చంద్రబాబు నాయుడు ఎప్పుడు కూడా బీసీ కులాలు మీద నిలబడిన పార్టీ మనం బీసీలు మనకు అండదండలు అందిస్తున్నారు కులవృత్తులని ఆర్థిక స్వలంబన కల్పించే విధంగా మనం ముందుకెళ్లాలి అని పాలసీమ మీటర్లోనే కాకుండా మేనిఫెస్టోలోనే కాకుండా అది అవలంబించిన తీరు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని తెలియజేశారు.

రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి గౌడ సంఘీయులు అందరూ కూడా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని ఈ ప్రభుత్వంలో 334 ఎక్సైజ్ బ్రాందీ షాపులు ఉంటే దాదాపు 340 షాపులు గౌడ కమ్యూనిటీకి ఇచ్చారు. 10% ఇప్పుడు బార్ ఫార్మసీ కూడా రాష్ట్రంలో 850 బార్లు ఉంటే 10% అంటే గౌడ సంఘీయులకి 85 షాపులు రాష్ట్రంలో ఇస్తున్నారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2017లో చెట్టు పన్ను ఎక్సైజ్ పన్ను దాదాపు 200 కోట్లు వసూలు చేస్తూ ఉంటే గౌడ కమ్యూనిటీకి కష్టపడి పని చేస్తున్నారు అని చెట్టు పన్ను రద్దు చేసిన ఘనత చంద్రబాబు నాయుడు గారిదేనని అన్నారు.అదే విధంగా 50 సంవత్సరాల నిండిన కళ్ళు గీత కార్మికులకి పెన్షన్ సౌకర్యం కల్పించి 4000 రూపాయలు ఆయన ఇచ్చారు.దాదాపు రాష్ట్రంలో 80 వేల మందికి ఈ పెన్షన్ సౌకర్యం కూడా జరిగింది. 2016లో చంద్రబాబునాయుడు గారు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆయన దాదాపు 35 కోట్లు సంవత్సరం రెండో సంవత్సరం 75 కోట్లు 105 కోట్ల రూపాయలు ఆయన కేటాయించిన ఘనత ఆయనకే తగ్గుతుంది ఆదరణ పథకం ద్వారా కల్లుగీత కార్మికులకి గౌడ కమ్యూనిటీకి అందరు కూడా ఆడవాళ్ళతో సహా సైకిల్ , సామాగ్రి కొరకు పదివేల రూపాయలు 80 వేల మందికి ఇచ్చిన ఘనత నారా చంద్రబాబునాయుడు గారిదేనని ఆయన యనలేని చేసిన సేవకి ఈరోజు బాపట్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి పాలాభిషేకం చేయటం అన్నది చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.

మాజీ కల్లుగీత ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ తాత జయప్రకాష్, కర్పూర రామారావు, పరశా రమేష్ గౌడ్, యనమల వెంకటనారాయణ, విచారపు నాగమల్లేశ్వరరావు సహా పలువురు గౌడ్ పెద్దలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల నియోజకవర్గం పరిశీలకులు బొంతు శివసామిరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపలి శ్రీనివాస్ రావు, కర్పూరపు రామారావు, పరిస రమేష్ గౌడ్, మారీదు వెంకటేశ్వరరావు, కందుల బాలకోటేశ్వరరావు, సురగాని శేఖర్, కర్పూరపు వేణు, మురళి, తాతా చిన్న బాబు,కృష్ణ గౌడ్, విచారపు మునేశ్వరరావు, గుడిపల్లి సాంబశివరావు, రవి,శివ బాబు, పాములు,చలమయ్య, కేసాని వీర రాఘవులు, మరియు గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎండాడ వి.ఎం.ఆర్.డి.ఎ. కన్వెన్షన్ సెంటర్ ను ప్రారంభించిన గంటా



## రూ. 11.86 కోట్లతో మూడు మాస్టర్ ప్లాన్ రోడ్లకు శంకుస్థాపన

**మధురవాడ ,లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 10:** ఎండాడ జాతీయ రహదారి దగ్గర రూ. 9.49 కోట్లతో వి.ఎం.ఆర్.డి.ఎ. నిర్మించిన కన్వెన్షన్ సెంటర్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ ఆదివారం ప్రారంభించారు. 500 మంది కెపాసిటితో నిర్మించిన ఈ సెంటర్ లో 100 టూ వీలర్, 15 కార్లకు సరిపడే పార్కింగ్ సౌకర్యాన్ని కల్పించారు. కన్వెన్షన్ సెంటర్ కు వి.ఎం.ఆర్.డి.ఎ. రూ. 7.49 కోట్ల నిధులను సమకూర్చగా.. ఎంపీ లాడ్స్ నుంచి రూ. 2 కోట్లు కేటాయించారు. భీమిలి నియోజకవర్గంలో రూ. 11.86 కోట్లతో నిర్మించనున్న మూడు 80 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. రూ. 5.86 కోట్లతో లేక్ వ్యూ లే అవుట్ నుంచి వాంబే కాలనీ మీదుగా నగరంపాలెం వరకు రోడ్డు నిర్మిస్తారు. నగరంపాలెం నుంచి జాతీయ రహదారిని కలుపుతూ అసంపూర్తిగా ఉన్న రోడ్డును రూ. 3 కోట్లతో.. గ్రేహౌండ్స్ నుంచి కాపులుప్పాడ మీదుగా నగరంపాలెం వరకు ఉన్న రోడ్డును రూ. 3 కోట్లతో పూర్తి చేయనున్నారు. అధునాతన సదుపాయాలతో కన్వెన్షన్ సెంటర్ ను అందుబాటులో తీసుకురావడం పట్ల ఎమ్మెల్యే గంటా ఆనందం వ్యక్తం చేశారు. అలాగే మాస్టర్ ప్లాన్ రోడ్లు పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు చాలావరకూ ఒక కొలిక్కి వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ మెట్రో రీజియన్ పరిధిలో మౌలిక సౌకర్యాలను పటిష్టం చేయడం ద్వారా అభివృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు. వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, చీఫ్ ఇంజనీర్ వినయ్ కుమార్, సూపరింటెండెంట్ ఇంజనీర్లు మధుసూదనరావు, భవానీ శంకర్, కార్పొరేటర్లు లొడగల అప్పారావు, పిల్లా మంగమ్మ, కూటమి నాయకులు శాఖారి శ్రీనివాస్, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, సారిపల్లి శ్రీను, దాసరి శ్రీనివాస్, అచ్యుతరావు, నాగోతి సత్యనారాయణ, గరే గుర్నాథ్, చెట్టిపల్లి గోపీ, మాన్యాల సోంబాబు, వాండ్రాసి అప్పలరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెనాలి హాస్పిటల్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి పెమ్మసాని



తెనాలి ఆగస్టు10(లక్ష్యం న్యూస్) కార్పొరేట్ వైద్యశాలలో లభించే అత్యాధునిక వైద్య సేవలకు అనుగుణంగా తెనాలిలోఅత్యాధునిక వైద్య పరికరాలతో వైద్య సేవలను అందించేందుకు స్థానిక గంగానమ్మపేటలో స్థాపించిన తెనాలి హాస్పిటల్ ను కేంద్ర గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభించారు.వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఈ ప్రాంత వాసులకి ఉండకుండా వైద్య సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ నగరాలకు దీటుగా తెనాలిలో వైద్య సేవలు అందించేందుకు తెనాలి హాస్పిటల్ ముందుకు రావడం ముదాహమన్నారు. అత్యాధునిక హంగులు, ఆధునిక వైద్య పరికరాలతో తెనాలి హాస్పిటల్ అందించనున్న వైద్య సేవలను,సదుపాయాలను తెనాలి ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెనాలి నడిబొడ్డున తెనాలి హాస్పిటల్ పేరుతో నిర్వహకులు అత్యాధునిక వైద్యశాలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్ మధు బాబు, డాక్టర్ అలపర్తి శిల్ప లను ఈ సందర్భంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలు రంగాల ప్రముఖులు, వైద్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కేంద్ర మంత్రి పెమ్మసాని



తెనాలిఆగస్ట్10(లక్ష్యం న్యూస్) జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఏ విధంగా వైద్య సేవలు అందుతున్నది కేంద్ర గ్రామీణాబివృద్ధి సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని స్వయంగా పరిశీలించిన ఆయన ఎమర్జెన్సీ వార్డు, క్యాజువాలిటిలకు వెళ్లి వైద్య చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించడమే కాక వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.వివిధ విభాగాలకు వెళ్లి వైద్య చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించటమే కాకుండా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఇదే విధంగా డాక్టర్లతో మాట్లాడారు ఆస్పత్రిలో వైద్య సౌకర్యాలు ఎలా ఉన్నాయి బాగున్నాయా లేదా అని వైద్యం కోసం వచ్చిన పేషంట్లని అడిగి ఆరా తీశారు.. తదనంతరం డాక్టర్లకు రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎవరికీ వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డాక్టర్లను ఆదేశించారు. తదనంతరం కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రులోని సౌకర్యాల్ని పరిశీలించేందుకు ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని చెప్పారు. ఇక్కడ శానిటేషన్ సౌకర్యాలు బాగున్నాయని సంతృప్తిని వ్యక్తం చేశారు. అయితే కొన్ని ముఖ్యమైన విభాగాలకు సంబంధించిన వైద్యుల కొరత ఉందని త్వరలోనే భర్తీ చేస్తామని తెలిపారు. ఆసుపత్రిలో కొన్ని వైద్య పరికరాలు కూడా ఏర్పాటు చేయాల్సి ఉందని మంత్రి చంద్రశేఖర్ తెలియజేశారు.మంత్రితో పాటు హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి, డాక్టర్లు ఉన్నారు.

## విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు



**తెనాలి ఆగస్టు10 (లక్ష్యం న్యూస్)** రోటరీ క్లబ్ తెనాలి వైకుంటపురం ఆధ్వర్యంలో ఆదివారం స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అరవింద పాఠశాలలో పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందినవిద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలు సబ్ జూనియర్స్ సీనియర్స్ విభాగాలలో పోటీల్లో నిర్వహించడం జరిగింది. సబ్ జూనియర్స్ విభాగంలో పర్యావరణ పరిరక్షణ మీద జూనియర్స్ విభాగంలో జాతీయస్థాయి స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న నాయకుల ఫోటోలు గురించి, సీనియర్ విభాగంలో స్వాతంత్ర ఉద్యమంలో జరిగిన వివిధ ఘట్టాలలో వారికి ఇష్టమైనటువంటి ఘట్టాన్ని గురించి డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. అరవింద పాఠశాల యాజమాన్యానికి పోటీలు నిర్వహించిన డ్రాయింగ్ టీచర్ వెంకట కృష్ణకు రోటరీ క్లబ్ తరఫున ధన్యవాదాలు తెలియజేసారు. పోటీలలో విజేతలకు ఆగస్టు 15వ తేదీ రోటరీ కార్యాలయం వద్ద బహుమతి ప్రధానం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు నెల్లూరు వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ కార్యదర్శులు గుమ్మడి వెంకటనారాయణ పాల్గొన్నారు.

## కాకతీయ కో-ఆపరేటివ్ సొసైటీ 24వ సర్వసభ్య సమావేశం




**తెనాలి ఆగస్టు10(లక్ష్యం న్యూస్)** ది కాకతీయ కో-ఆపరేటివ్ సొసైటీ తెనాలి శాఖ 24వ సర్వసభ్య సమావేశం ఆదివారం స్థానిక కొత్తపేటలోని శ్రీ రామకృష్ణ కవి కళాక్షేత్రంలో సొసైటీ చైర్మన్ దావులూరి లక్ష్మీ కాంతారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు దావులూరి సోమశేఖర రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశంలో సీఈఓ ఝాన్సీ ఎజెండా ప్రవేశపెట్టగా అధ్యక్షులు కాంతారావు సొసైటీ అభివృద్ధి గురించి మాట్లాడారు. త్వరలో చీరాలలో 12వ బ్రాంచి ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ గ్రంధి చంద్రమౌళీశ్వర రావు డైరెక్టర్లు షేక్ ఖలీల్, వేదాంతం సుబ్రహ్మణ్య శాస్త్రి, కటారి వాసుదేవరావు, దావులూరి చక్రధరరావు, పిఎస్ఆర్ బ్రహ్మాచార్యులు పాల్గొనగా కటారి వాసుదేవరావు వందన సమర్పణ తో సమావేశం ముగిసింది. అనంతరం ఉషోదయ నాట్యమండలి బాలనాగమ్మ నాటకం నుండి మాయల పకీరు, సంగుసీను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ నాటకంలో మాయల పకీరుగా మొగిలిపువ్వు వెంకటసుబ్బయ్య, సంగుగా జి.రత్నశ్రీ, బాలనాగమ్మగా తిరుమలాంబ నటించారు.

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్ మాధవ్ గారి జన్మదిన వేడుకలు



**పెందుర్తి లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 10.**విశాఖపట్నం :జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ కార్పొరేటర్ ముమ్మన క్యాంప్ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ,పెందుర్తి బిజెపి నాయకులు %డ% జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు , కార్యకర్తలు,అభిమానుల నడుమ కేక్ కట్ చేసారు,అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ 2017లో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా మాధవ్ ఎన్నికయ్యారని,మాధవ్ కి సంఘ్ పరివార్ తో దీర్ఘకాల సంబంధాలు ఉన్నాయన్నారు,చిన్నప్పటి నుంచీ ఏబీవీపీ మరియు బీజేవైఎంలో చురుకుగా ఉన్నారని,రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తో ఆయనకు బలమైన అనుబంధం ఉందన్నారు,పార్టీ అట్టడుగు స్థాయిలో అభివృద్ధి చెందడంలో ఆయన చురుకైన పాత్ర పోషించారని కార్పొరేటర్ కొనియాడారు,కార్యక్రమంలో బిజెపి 95,97వ వార్డుల అధ్యక్షులు చిక్కాల సతీష్ ,బిజెపి 95,97వ వార్డుల సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన వెంకట సంతోష్,మరియు కూటమి నాయకులు బాలసుబ్రమణ్యం,రామగోపాల ప్రభూజీ,కెవిఆర్,రాపర్తి దుర్గాప్రసాద్,రాపర్తి వాసు,కొత్తపల్లి అప్పలరాజు,పిడివి.ప్రసాద్,సుంకరి విజయశేఖర్,వడ్డాది విద్యాసాగర్,మాధవి,కెవిఆర్.లక్ష్మి,గౌరీ కుమారి,భవాని, మణి, అప్పికొండరాంబాబు, ప్రభాకర్,భాగ్యలక్ష్మి,ప్రసాద్,ఒమ్మి వెంకటేష్,చిన్నంనాయుడు, కృష్ణమూర్తి,వెంకటరావు, రామునాయుడు,ఊట పెంటారావు,రాపర్తి సూరిబాబు,తదితరులు పాల్గొన్నారు

## 15 నుండి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం




తెనాలి ఆగస్ట్10(లక్ష్యం న్యూస్)స్త్రీ శక్తి పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనున్న సందర్భంగాఆదివారం రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఏపీఎస్ ఆర్టీసీ బస్ స్టేషన్ ను సందర్శించిన అక్కడ ఉన్నమహిళ ప్రయాణికులతో మాట్లాడి ఏ విధమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలో అడిగి ఆర్టీసీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆర్టీసీ బస్సులలో రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు అని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

సోమవారం 11 ఆగస్టు 2025

## వివాహ శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మర్రి రాజశేఖర్...



**చిలకలూరిపేట ఆగస్టు 10(లక్ష్యం న్యూస్):** యడ్లపాడు మండలం లింగారావుపాలెం గ్రామ వాస్తవ్యులు సొంఠినేని శివరామకృష్ణ కుమార్తె వివాహం లింగారావుపాలెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపం నందు జరుగుచుండగా ఆ వేడుకకు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై నూతన వధూవరులు దీపిక – అరుణ్ చౌదరి లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో వారి వెంట మండెపూడి శ్రీనివాసరావు, నంబూరి శివరామకృష్ణ,కోయ సీతారామయ్య, కొల్లా పేరయ్య, నంబూరి సతీష్, మండెపూడి సాంబశివరావు, చిట్టిపోతు సుబ్బారావు, రామచంద్రయ్య,కోయరామోజీతదితరులున్నారు.

బొప్పూడి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి కళ్యాణ మండపం నందు కట్టెకోట కాంతారావు కుమారుని వివాహం జరుగుచుండగా ఆ వివాహ వేడుకకు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై నూతన వధూవరులు పవన్ గోపాల్ – భాను లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

చిలకలూరిపేట మండలం , కుక్కపల్లివారిపాలెం గ్రామం వాస్తవ్యులు పూనాటి రమేష్ కుమార్తెవివాహంపట్టణములోని పత్తిపాటి గార్డెన్స్ నందు జరుగుచుండగా ఆ వివాహ వేడుకకు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, కొల్లా రాజ మోహన్ రావు, నార్నె హనుమంతరావు హాజరై నూతన వధూవరులు ఫణి శ్రీ– పూర్ణ హరీష్ లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

పట్టణంలోని శ్రీ పదం గ్రాండ్ నందు చిలకలూరిపేట వాస్తవ్యులు యరగాళ్ల రవి కుమార్తె నిశ్చితార్థ వేడుకలు జరుగుచుండగా ఆ వేడుకకు శాసనమండలి సభ్యులు మరి రాజశేఖర్ హాజరై కాబోయే నూతన వధూవరులు డాక్టర్ నవీన – డాక్టర్ వంశీకృష్ణ లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. నాదెండ్ల మండలం సాతులూరు గ్రామ ప్రముఖులు ఈదర వెంకటేశ్వర్లు కుమార్తె వివాహం గుంటూరు నగరంలోని బండ్లమూడి గార్డెన్స్ లోని వేదిక నందు జరుగుచుండగా ఆ వేడుకకు శాసన మండల సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై నూతన వధూవరులు జేష్ణవి – వంశీకృష్ణ లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.చిలకలూరిపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ స్వర్గీయ మహమ్మద్ హనీఫ్ మనుమరాలు ( షేక్ బాజీ కుమార్తె ) వివాహం గుర్రాలచావడి నందు గల కమ్యూనిటీ హాల్ లో జరుగుచుండగా ఆ వేడుకకు శాసన మండల సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై నూతన వధూవరులు అయేషా తబసుమ్ – అహ్మద్ బాషా లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## వంశీ పెట్రోల్ బంకును ప్రారంభించిన ఎంపీశ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్.



**చిలకలూరిపేట ఆగస్టు 10 (లక్ష్యం న్యూస్):** పట్టణంలోని కొత్త మార్కెట్ యార్డ్ దగ్గర 16వ నంబరు జాతీయ రహదారి ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన వంశీ పెట్రోల్ బంక్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు గా ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ పాల్గొని పెట్రోల్ బంక్ ను ప్రారంభించారు. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు , శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ లకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజల మన్ననలు చురగొనాలని ప్రజల సహకారంతో,దేవుని ఆశీస్సులతో వ్యాపారంలో మరింతగా మీరంతా ఎదగాలని వారు ఆకాంక్షించారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సతీమణి





**ఇంద్రకీలాద్రి, లక్ష్యం న్యూస్.10 ఆగస్టు 2025** ఆదివారం ఉదయం శ్రీ కనక దుర్గమ్మ వారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రగవర్నర్ వారి సతీమణి శ్రీమతి సమీరా నజీర్ గారు దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి ఇంద్రకీలాద్రికి విచ్చేసిన వీరిని ఆలయకార్యనిర్వాహణాధికారి వి.కె.శీనానాయక్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితుల చేత ఆశీర్వచనం చేయించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. గవర్నర్ సతీమణికి ఆలయ కార్యనిర్వాహణ అధికారి శీన నాయక్ అమ్మవారి చిత్రపటాన్ని అందించారు .

# తెనాలి అభివృద్ధికి కృషి చేస్తా కేంద్రమంత్రి పెమ్మసాని





**తెనాలిఆగస్ట్10(లక్ష్యం న్యూడ్)** తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఆదివారం స్థానిక సుల్తానాబాద్ లోని రత్న ఫార్చ్యూన్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

టిడిపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో అనేక అంశాల్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి పార్టీనాయకులు తీసుకువచ్చారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ నాయకులకు దిశ దశ నిర్దేశించారు. వ్యవసాయపరంగా రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి విషయంలో ఇరిగేషన్ డ్రైనేజీ వ్యవస్థ పై వస్తున్న సమస్యను మంత్రి దృష్టికి రైతు నాయకులు ఈదర పూర్ణచంద్రరావు తీసుకొచ్చారు. అదేవిధంగా తెనాలి ప్రాముఖ్యతను కోల్పోయిందని దీంతో తెనాలి అభివృద్ధి ఆగిపోయిందని ఆయన చెప్పారు.అలాగే వ్యవసాయ ఉత్పత్తిని సాధించే దిశగా గతంలోకి ఇప్పటికీ వస్తున్నటువంటి మార్పులను అధిగమించేందుకు పాడి పరిశ్రమ అభివృద్ధికి కావలసినటువంటి అంశాల్ని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే పార్టీ పరంగా పలు సమస్యలను కూడా మంత్రి దృష్టికి నాయకులు తీసుకువచ్చారు. దీనికి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ 2014-19లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సేంద్రియ ఎరువుల సేద్యంని ఆరు లక్షల ఎకరాల్లో ఏ విధంగా అభివృద్ధి చేశారన్నది ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.. ఇదేవిధంగా తెనాలి అభివృద్ధి విషయంలోనూ అలాగే పార్టీ పరంగా పలు సమస్యలను మంత్రి పెమ్మసాని అలాగే ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మనం ఎంత కష్టపడి పని చేసామో మిగతా వారు కూడా అంతే కష్టపడి పని చేశారని చెప్పారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుకునే మార్గాలు ఉన్నాయని అన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేయాలని చెప్పారు. అలాగే తెనాలి ప్రాంత అభివృద్ధి కోసం తన దృష్టికి తీసుకు వచ్చిన వివిధ సమస్యలను పరిష్కరించుకునే విధంగా ఎన్ని పనులు ఉన్నా తాను కృషి చేస్తానని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలియచేశారు. ఈ సమావేశంలో తాడిబోయిన హరిప్రసాద్, వంగా సాంబిరెడ్డి, కేసన కోటేశ్వరరావు, పెండ్యాల వెంకటరావు, జొన్నాదుల మహేష్, మహమ్మద్ కుద్దూస్, రావి కృష్ణ మోహన్, కంచర్ల ఏడుకొండలు, కంచర్ల అమృత రాజు, ఈదర పూర్ణచందర్రావు ప్రసంగించగా సమావేశంలో నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్





**తెనాలిఆగస్ట్10(లక్ష్యం న్యూస్)** రైల్వే స్టేషన్ లోఅమృత పథకం కింద 27 కోట్ల రూపాయలతో జరుగుతున్న రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను ఆదివారం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్సీ అలపాటి రాజేంద్రప్రసాద్ తో కలసి పరిశీలించారు.పనులు ఎంతవరకు వచ్చినది, ఎప్పటిలోగా పూర్తవుతుంది అనే విషయాలను రైల్వే అధికారులను అడిగి తెలుసుకున్నారు.రైల్వే స్టేషన్ లో సదుపాయాలపై ప్రయాణికుల వద్దకు వెళ్ళి వారిని పలకరించి సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. సదుపాయాలు ఎలా ఉన్నాయి ఇంకా ఏమన్నా సదుపాయాలు కావాలా అంటూ ప్రశ్నించారు.ఈ సందర్భంగా మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ అమృత్ పథకంలో భాగంగా దేశంలోని మొత్తం రైల్వే స్టేషన్లు ఎయిర్పోర్టుకి దీటుగా చేయాలని మోడీ సంకల్పించారని మంత్రి పెమ్మసాని చెప్పారు. దాన్లో తెనాలి రైల్వే స్టేషన్ కూడా ఉందని అన్నారు.రైల్వే స్టేషన్ ఆధునికరించే దానిలో భాగంగా 27 కోట్లతో చేపట్టిన పనులు 60 శాతం పూర్తి అయ్యాయని తెలిపారు.

మొదటి ఫేజ్ పనులను డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని అధికారుల్ని ఆదేశించినట్లు మంత్రి పెమ్మసాని తెలిపారు.రైల్వే స్టేషన్ పరిధిలో వెహికల్స్ పార్కింగ్ కి ఇబ్బంది అవుతుందని తమ దృష్టికి తీసుకువచ్చారని దాన్ని పరిశీలిస్తామని తెలిపారు.

తెనాలి రైల్వే స్టేషన్ లో వందేమాతరం స్టాపింగ్, అలాగే పల్నాడు ఎక్స్ప్రెస్ ని తెనాలి వరకు తీసుకురావాలని కొన్ని ట్రైన్లను ఆపాలని తన దృష్టికి తెచ్చారని తప్పనిసరిగా కృషి చేస్తానని మంత్రి తెలియజేశారు.పనులను వేగవంతం చేసి మొదటి ఫేజ్ పూర్తయిన తర్వాత రెండో ఫేజ్ పనులను ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేస్తామని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో పాటు రైల్వే ఉన్నతాధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి : డ్కెరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆర్జెడి విద్యాలత



**మాచర్ల లక్ష్యం ప్రతినిధి:** ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మంగళగిరి డ్కెరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆర్జెడి విద్యాలత మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఆదివారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన పట్టణ అనధికార లేఅవుట్, ప్లాట్ల క్రమబద్ధీకరణ స్కీం సమీక్షాసమావేశానికి డ్కెరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆర్జె డి విద్యాలత హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ పరిధిలోని అనధికార లేఅవుట్లు, ప్లాట్ల వివరాలు సేకరించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న స్కీం వివరాలు ప్రజలకు తెలియపరిచాలని , టౌన్ ప్లానింగ్ సిబ్బందకి పలు సూచనలు చేశారు. మాచర్ల పురపాలక సంఘ పరిధిలోని అన్ని అనధికార లేఅవుట్లను, ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలని కోరారు. 30.6.2025 నాటికి అనధికార లేఅవుట్ ప్లాట్ లలో కనీసం ఒక్క ప్లాట్ అయిన రిజిస్ట్రేషన్ అయి వున్న అనధికార ప్లాట్లను రెగ్యులరైజ్ చేసి, చట్టబద్దత కల్పించటానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. రెగ్యూలరేషన్ ఫీ, 50 శాతం ఓపెన్ స్పేస్ ఫీ రాయితీతోనే ప్లాట్స్‌ను సబ్ రిజిస్టర్ విలువ ఆధారంగా క్రమబద్ధీకరణ చేయబడుతుందని చెప్పారు. జీవో జారీ చేయబడిన తేదీ నుండి 45 రోజులలో ప్లాట్ రెగ్యులరైజేషన్ చేయించుకొన్నట్లయితే పీనల్కెజేషన్ ఛార్జ్ నందు 10 శాతం రాయితీ, 45 రోజుల నుండి 90 రోజులలో ప్లాట్ రెగ్యులరైజనేషన్ చేయించుకొన్నట్లయితే పీన ల్కెజేషన్ ఛార్జ్ నందు 5 శాతం ప్రభుత్వం రాయితీని కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పెండింగ్లో వున్న ఎల్ఆర్ఎస్ స్కీమ్ అప్లికేషన్లు కూడా ఈ స్కీం నందు ధరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. కావున ప్లాట్ యజమానులు, లేఅవుట్ దారులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కమీషనర్ వేణుబాబుకి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషన్ డి.వేణుబాబు, టిపిఎస్ నాగేశ్వరరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ గోగినేని హరిప్రసాదరావు శతజయంతి



తెనాలి ఆగస్టు10(లక్ష్యం న్యూస్) డాక్టర్ గోగినేని హరి ప్రసాదరావు శత జయంతి వేడుక ఆదివారం స్థానిక కొత్తపేటలోని రాధాకృష్ణ కళ్యాణ మండపంలో మాజీ శాసన సభ్యురాలు గోగునేని ఉమా అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మనోహర్ పాల్గొని డాక్టర్ గోగినేని హరి ప్రసాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేఈఈ అడ్వాన్సుడ్ పరీక్షల్లో ర్యాంకులు సాధించిన వి.లోకేష్, భరత్ చంద్ర, సాయికుమార్ లకు మెమెంటో తో పాటు నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి, డిఎస్పి బి.జనార్దన్ రావు, గోగినేని సందీప్, ఉమా, మన్నవ స్వాతి, రూపేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పుట్టినరోజు వేడుకలు



చిలకలూరిపేట ఆగస్టు 10 (లక్ష్యం న్యూస్): నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ నాయకులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పుట్టినరోజు సందర్భంగా ఎన్ ఆర్ టి సెంటర్లో గట్ట హేమ పెట్రోల్ బంకు దగ్గర రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిలకలూరిపేట బిజెపి నాయకులు అందరూ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మన బిజెపి పార్టీని ముందుకు నడిపించాలని బిజెపి నాయకులు అందరూ కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కోట పవన్ కుమార్ గాంధీ, ప్రధాన కార్యదర్శి సింగరేసు పోలయ్య, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా సెక్రెటరీ గట్ట హేమ కుమార్, ఉమ్మడి జిల్లామాజీ అధ్యక్షులు పోట్రు పూర్ణచంద్రరావు, చిలకలూరిపేట నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు తూబాటి రాజ్యలక్ష్మి, జిల్లా ఓబీసీ మాజీ అధ్యక్షుడు ఆదిమూలం గురుస్వామి, మాజీ ప్రధాన కార్యదర్శి బండారు నాగరాజు, కిసాన్ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పులిగుజ్జు మహేష్, నాదెండ్ల మండలమాజీ అధ్యక్షుడు కోటిరెడ్డి , రూరల్ మండల అధ్యక్షుడు పిచ్చయ్య, వరకూటి నాగేశ్వరరావు, మాచర్ల శ్రీనివాసరావు, ఉప్పాల భాస్కరరావు, పట్టణమాజీ అధ్యక్షుడు బ్రహ్మం, ఎడ్లపాడు మండల అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
సోమవారం 11 ఆగస్టు 2025

# వరకే పూడిశెల ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలి.

**ఉపాధ్యాయుల కొరత తీర్చాలి - సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్**

**ఫోటోరైటప్ : మాట్లాడుతున్న సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్**




**మాచర్ల లక్ష్యం ప్రతినిధి:**పలనాటి ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన వరికెపూడిసెల ఎత్తిపోతల పథకానికి వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన విజయకుమార్ విలేకరులతో మాట్లాడుతూ పలనాడు ప్రాంతంలో తీవ్ర కరువు పీడిత ప్రాంతాల్కైన ఐదు మండలాల త్రాగు,సాగు,నీటి సమస్యకు వరికెపూడి శెల ఎత్తిపోతల పథకం ఒక్కటే పరిష్కారం అన్నారు. ముగ్గురు ముఖ్యమంత్రులు ఆ పథకానికి మార్చి మార్చి శంకుస్థాపన చేసినప్పటికీ ఇంతవరకు ప్రాజెక్టు పనులు ప్రారంభం కాలేదని అన్నారు. గత ప్రభుత్వంలో అటవీ శాఖ అనుమతులు వస్తే ఆ శాఖకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండానే పనులు ప్రారంభిస్తున్నట్టు శిలాఫలకం వేశారని విమర్శించారు. ఈ ప్రభుత్వం అటవీ శాఖకు నిధులు చెల్లించింది కానీ ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించలేదని వెంటనే ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యాపరంగా వెనుకబడిన మాచర్ల ప్రాంతంలో ప్రాథమిక స్థాయి నుండి పాఠశాల స్థాయి వరకు ఉపాధ్యాయుల కొరత నెలకొని ఉన్నదన్నారు. దానివల్ల పేద విద్యార్థులకు విద్య అందడం లేదని వెంటనే ఉపాధ్యాయులను నియమించి ఆ సమస్య పరిష్కరించాలని కోరారు. ఇక్కడ పనిచేసిన వారిలో చాలామంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిపోయారని, వేరే ప్రాంతాల నుంచి ఈ ప్రాంతాలకు రారని, కొత్త నియామకాలలో వచ్చినా ఎక్కువ రోజులు ఉండరని, ఎంతో కాలంగా ఇక్కడ పాఠశాలల లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేదిస్తుందని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూడాలని ఆయన కోరారు. తల వాకిట నాగార్జునసాగర్ రిజర్వాయర్ ఉన్న మాచర్ల నియోజకవర్గంలో త్రాగునీరు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయని త్రాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి ఆ సమస్య పరిష్కరించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి అభివృద్ధి పైనే ఎక్కువ దృష్టి పెడుతున్నారని మాచర్ల లాంటి వెనుకబడిన ప్రాంతాలను కూడా అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించాలని కోరారు. పరిశ్రమలు ఏమి లేవని ఎప్పుడో పెట్టిన ఒక్క సిమెంట్ ఫ్యాక్టరీ తప్ప మరి ఏ పరిశ్రమలు రాలేదని అన్నారు. ఉపాధి సమస్య ఈ ప్రాంతంలో చాలా ఎక్కువగా ఉందన్నారు .వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య ఎక్కువగా ఉందని, వారికి అరకొర వేతనాలు రాజకీయ ఒత్తిళ్లు, ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ప్రభుత్వం వారిపై ఎటువంటి ఒత్తిళ్లు లేకుండా చూసి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. పల్నాడు ప్రాంతంలో పత్తి, మిర్చి పంటలు ఎక్కువగా వేస్తుంటారని అన్నారు. ఈ ఏడాది ముందస్తుగా వేసిన పత్తి పంట వర్షాభావ పరిస్థితుల వల్ల ఎండిపోయిందని, చాలా గ్రామాల్లో బోర్లు అడుగంటి పంట నష్టం జరిగిందన్నారు. పల్నాడు ప్రాంతం లోని పలు మండలాలలో ఈ ఏడాది వర్షా భావ పరిస్థితిలు నెలకొన్నాయని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే అంచనాలను వేసి నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని ప్రత్యామ్నాయ పంటలకు తగు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఆంజనేయులు నాయక్, స్థానిక నాయకులు బండ్ల మహేష్, వై సురేష్ వెంకటరత్నం వేముల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో పూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు



ఇంద్రకీలాద్రి, లక్ష్యం న్యూస్10 ఆగస్టు 2025 ప్రతి సంవత్సరం దేవస్థానము శుద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఆలయ శుద్ధి కార్యక్రమంలో భాగంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం వైదిక కమిటీ సభ్యులు దేవస్థానంలో పవిత్ర ఉత్సవాలు నిర్వహించారు. దేవస్థానంలో ఆగస్టు 08వ తేది నుండి 10వ తేదీ వరకు జరిగిన పవిత్రోత్సవములు పురస్కరించుకుని ఆదివారం ఉదయం 10గంటలకు - పూర్ణాహుతి కార్యక్రమం వైభవంగా జరిగింది.లయకార్యనిర్వాహణాధికారి వి కె.శీనా నాయక్ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానా చార్య శ్రీ శివ ప్రసాద్ శర్మ,ఉప ప్రధాన అర్చకులు శ్రీ కోట ప్రసాద్, వేద పండితులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ విజేతలకు బహుమతులు అందజేత



చీరాల ఆగస్టు 10( లక్ష్యం న్యూస్) చీరాలలో జరుగుచున్న అథ్లెటిక్స్ పోటీలలో విజేతలైన క్రీడాకారులకు టిడిపి యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ బహుమతులను అందజేశారు. ఆదివారం స్థానిక విఆర్ఎస్ అండ్ వై ఆర్ ఎన్ కళాశాల ఆవరణలో రెండవ రోజు 36 వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్:2025 క్రీడాకారులకు ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. మూడు రోజులపాటు జరగనున్న ఈ పోటీలలో రెండవ రోజున విజేతలైన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు.

## చనిపోయిన మహిళ బ్యాంకు ఖాతాలో లక్షా 13 వేల కోట్లు.. మీకు కూడా ఇలా వస్తే ఏం చేయాలి?




బ్యాంకులోకి వచ్చిన తెలియని మొత్తం తాజా కేసు మరణించిన మహిళకు సంబంధించినది. వారి మరణం తర్వాత వ్యక్తి బ్యాంక్ ఖాతా, యూపీఐని మూసివేయడం చాలా ముఖ్యం. ఇది చేయకపోతే, మరణించిన ఖాతాలను మోసం లేదా హవాలా వంటి తీవ్రమైన నేరాలకు..%ఉత్తరప్రదేశ్లోని గ్రేటర్ నోయిడాలోని దంకౌర్లో మరణించిన ఒక మహిళ ఖాతాలోకి కోట్ల రూపాయలు అకస్మాత్తుగా వచ్చాయని ఒక సందేశం వైరల్ అయింది. నోయిడాలో ఉంచి దంకౌర్ గ్రామానికి చెందిన గాయత్రీ దేవి రెండు నెలల క్రితం మరణించింది. ఆమె కుమారుడు దిలీప్ తన ఖాతాను కి అనుసంధానించి ఉపయోగిస్తున్నాడు. ఆగస్టు 3న అదే ఖాతాలో 1 లక్ష, 13 వేల కోట్లకుపైగా జమ అయినట్లు సందేశం వచ్చింది.గతంలో ఇలాంటి కేసులు చాలా ఉన్నాయి. మీరు ఒక రోజు మీ ఖాతాలో కోట్ల రూపాయలు జమ అయినట్లు కనుగొంటే మీరు ఏమి చేస్తారు?. మీరు షాపింగ్‌కు వెళ్తారా లేదా మీ ఇతర ఖాతాలకు డబ్బును బదిలీ చేస్తారా? మీరు ఇలాంటివి చేయాలని ఆలోచిస్తుంటే, అలా చేయకండి. ఇలా చేయడం వల్ల మీరు చట్టపరమైన ఇబ్బందుల్లో పడవచ్చు. అంతేకాదు మీరు జైలుకు వెళ్లాల్సి రావచ్చు. అకస్మాత్తుగా మీ ఖాతాలోకి కోట్ల రూపాయలు వస్తే మీరు దానిని ఖర్చు చేయకూడదు లేదా ఎక్కడికీ బదిలీ చేయకూడదు. నిజానికి నేటి డిజిటల్ యుగంలో ప్రతి లావాదేవీ నమోదు అవుతుంది. అటువంటి పరిస్థితిలో మీరు తెలియని మొత్తాన్ని మళ్లిస్తే, బ్యాంకు లేదా దర్యాప్తు సంస్థలు, దానిని సులభంగా ట్రాక్ చేయగలవు.మీ ఖాతాకు తెలియని మొత్తం జమ అయితే మీ బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌లోని సహాయం/మద్దతు లేదా వివాదం/అనధికార లావాదేవీ విభాగానికి వెళ్లి ఫిర్యాదు చేయండి. మీ ఫిర్యాదులో లావాదేవీ %×ణ%ని చేర్చడం మర్చిపోవద్దు. తద్వారా బ్యాంక్ లావాదేవీని దర్యాప్తు చేస్తుంది. లేదా మీరు నేరుగా బ్యాంకుకు వెళ్లి ఫిర్యాదు చేయవచ్చు. అయితే మీ స్పష్టత కోసం బ్యాంకుకు అధికారిక ఇమెయిల్ పంపడం మంచిది.తెలియని మొత్తాన్ని దర్యాప్తు చేస్తున్నప్పుడు మీరు చట్టపరమైన ఇబ్బందుల్లో పడకూడదనుకుంటే %=దీ×% అధికారిక వెబ్‌సైట్ https://cms.rbi.org.in కు వెళ్లి "సమర్పించు ఫిర్యాదు" పై క్లిక్ చేసి మీ ఫిర్యాదును దాఖలు చేయండి. ఫిర్యాదు దాఖలు చేసిన తర్వాత మీకు ఫిర్యాదు సూచన సంఖ్య లభిస్తుంది. దానిని మీరు సురక్షితంగా ఉంచుకోవాలి. భవిష్యత్తులో తెలియని మొత్తాన్ని దర్యాప్తు చేస్తున్న ఏజెన్సీకి సురక్షితంగా ఉండటానికి మీ ఉద్దేశ్యాన్ని చూపించడానికి మీరు దీన్ని ఉపయోగించవచ్చు.

చాలా సార్లు మీ ఖాతా హ్యాకింగ్ లేదా ప్రమాదవశాత్తు డబ్బు బదిలీ వంటి సంఘటనలకు గురి కావచ్చు. అలాంటి సందర్భంలో ఏదైనా తెలియని మొత్తం మీ ఖాతాలోకి వస్తే, మీ అన్ని బ్యాంకింగ్ యాప్‌లు, నెట్ బ్యాంకింగ్, యూపీఐ పాస్‌వర్డ్‌లను మార్చండి. దీనితో పాటు ఈ సేవలన్నింటికీ రెండు-కారకాల ప్రామాణీకరణను ఆన్ చేయండి. ఇలా చేయడం ద్వారా మీ ఖాతాలలో దేనినైనా హ్యాక్ చేయడానికి ప్రయత్నించినట్లయితే అది విఫలమవుతుంది.

మీ ఖాతా సైబర్ దాడి లేదా హ్యాకింగ్ ప్రమాదంలో ఉందని మీరు భావిస్తే, మీరు https://cybercrime.gov.inలో ఫిర్యాదు చేయవచ్చు. దీని కోసం, మీరు వెబ్‌సైట్‌కి వెళ్లి "ఇతర సైబర్ నేరాలను నివేదించండి" విభాగంలో మీ కేసును నమోదు చేసుకోవచ్చు. ఇది స్కామ్ అని లేదా మీ సమాచారం దొంగిలించబడిందని మీరు భావిస్తే మీరు ఆన్‌లైన్ ఫారమ్ ద్వారా %ఖీ×=% లేదా %చీజ=% కూడా దాఖలు చేయవచ్చు.

బ్యాంకులోకి వచ్చిన తెలియని మొత్తం తాజా కేసు మరణించిన మహిళకు సంబంధించినది. వారి మరణం తర్వాత వ్యక్తి బ్యాంక్ ఖాతా, యూపీఐని మూసివేయడం చాలా ముఖ్యం. ఇది చేయకపోతే, మరణించిన ఖాతాలను మోసం లేదా హవాలా వంటి తీవ్రమైన నేరాలకు ఉపయోగించవచ్చు. భవిష్యత్తులో చట్టపరమైన, సైబర్ భద్రతా బెదిరింపులను నివారించడానికి ఒక వ్యక్తి మరణించిన వెంటనే వారి బ్యాంక్, యూపీఐ ఖాతాలను అధికారిక ప్రక్రియ ప్రకారం మూసివేయాలి.

## ఉచితమెగావైద్యశిబిరాన్నిప్రారంభించిన డాక్టర్ పువ్వాడ సూర్యనారాయణ.



**నాదెండ్ల ఆగస్టు 10 (లక్ష్యం న్యూస్):**మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామంలో శ్రీ గంగాపార్వతి సమేత మూలస్థానేశ్వర స్వామి కల్యాణ మండపంలో ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ వైద్య శిభిరాన్ని నరసరావుపేటకు చెందిన సీనియర్ వైద్యుడు డాక్టర్ పువ్వాడ సూర్యనారాయణ ప్రారంభించారు. నాదెండ్లకుచెందిన నెఫ్రాలజిస్ట్ డాక్టర్ నల్లమోతు ప్రవీణ్, ఆయన సతీమణి, న్యూరాలజిస్ట్ డాక్టర్ మెదబలిమి సౌమ్య సుమారు 400 మంది రోగులను పరీక్షించారు.వారికి అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో నాదెండ్ల సొసైటీ అధ్యక్షుడు నల్లమోతు హరిబాబు, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ నెల్లూరి సదాశివరావు, టీడీపీ నేతలు వేములపల్లి భుజంగరావు, వేములపల్లి వెంకటేశ్వరరావు, రామచంద్రరావు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాల నేపథ్యంలో వ్యక్తి ఆత్మహత్య.



యడ్లపాడు ఆగస్టు 10 (లక్ష్యం న్యూస్):గ్రామానికి చెందిన వల్లేపు రాజేష్(24) ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై టి శివరామకృష్ణ తెలిపిన సమాచారం మేరకు గ్రామంలోని సవళ్లులో రాజేష్ అను వ్యక్తి భార్య తో గల మనస్పర్థలు కారణంగా తన ఇంటిలో నిన్న దూలానికి చీరతో ఉరివేసుకొని చనిపోయాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు తలుపులు పగలగొట్టి అతనిని క్రిందికి దించి చూడగా అప్పటికే మరణించినాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై టి శివరామకృష్ణ తెలిపారు.

## తాడేపల్లిలో మున్సిపల్ వాటర్ మోటర్ వైర్లు దొంగిలిస్తున్న గుర్తు తెలియని దుండగులు...



**గుంటూరు జిల్లా,తాడేపల్లి, (లక్ష్యం న్యూస్ )**కొత్తూరు ఆంజనేయ స్వామి గుడి సమీపంలో ఉన్న మున్సిపల్ వాటర్ మోటర్లు వైర్లను కత్తిరించి దొంగలిస్తున్న గుర్తుతెలియని దుండగులు...నీటి ఎద్దడి కారణంగా ఇబ్బంది పడ్డ స్థానికులువెంటనే స్పందించిన మున్సిపల్ సిబ్బందివైర్లు మోటార్ అంచుకూ కట్ చేయడంతో వైర్లు మోటర్ లోపలికి వెళ్లిపోతుండడంతో వైరు జాయింట్ వేయడం కోసం మున్సిపల్ సిబ్బంది అవస్థలు పడ్డారు .ఇది మూడోసారి అంటూ స్థానికులు. మున్సిపల్ సిబ్బంది వాపోయారు. దీని మీద నిగా పెట్టి ఇంకోసారి ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు కోరుకున్న స్థానికులు.

## ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. రైలు బయలుదేరే 15 నిమిషాల ముందు కూడా టికెట్ల బుకింగ్

: రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్ తెలిపింది రైల్వే. ఇప్పుడు ఈ రైలు టికెట్ బుక్ చేసుకోవాలంటే రైలు బయలుదేరే 15 నిమిషాల ముందు కూడా టికెట్స్ బుక్ చేసుకునే కొత్త ఫీచర్‌ను తీసుకువచ్చింది. గతంలో దీనికి సంబంధించిన నియమాలు చాలా..ఎంపిక చేసిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో చివరి నిమిషంలో బుకింగ్‌లను అనుమతించే కొత్త ఫీచర్‌ను భారతీయ రైల్వే ప్రారంభించింది. ప్రయాణికులు ఇప్పుడు రైలు బోర్డింగ్ స్టేషన్ నుండి బయలుదేరే 15 నిమిషాల ముందు వరకు టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన మార్గాలను కవర్ చేసే దక్షిణ రైల్వే (%ూ=%) జోన్ కింద నడుస్తున్న ఎనిమిది వందే భారత్ రైళ్లలో ఈ ఫీచర్ ప్రస్తుతం అందుబాటులో ఉంది.ఇది కూడా చదవండి: %ఎఅత్ఖుశ్రీ ఎఱనవశీ%: ఇవే తగ్గించుకుంటే మంచిది.. కొంపముంచిన మొండితనం.. ఇది కరెక్టేనా మీరు చెప్పండిఈ అప్‌డేట్ ముఖ్యంగా పని కోసం, అత్యవసర పరిస్థితుల కోసం లేదా షార్ట్-నోటీస్ ప్రాజెక్ట్‌ల కోసం ప్రణాళిక లేని ప్రయాణాలు చేసే ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉంటుంది. ఈ మార్పుకు ముందు రైలు ప్రయాణం ప్రారంభించిన తర్వాత టికెట్ బుకింగ్‌లు లాక్ అవుతాయి.

## ముఖేష్ అంబానీ సతీమణి నీతా అంబానీ కారు ఖరీదు రూ. 100 కోట్లు.. దాని ఫీచర్లు తెలిస్తే మైండ్‌బ్లాక్?



భారతదేశంలో అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ. దేశంలోనే అపర కుబేరుడైన ముఖేష్ అంబానీ దగ్గర అత్యంత ఖరీదైన కారు ఉంటుందని చాలా మంది అనుకుంటారు. కానీ, భారతదేశంలో అత్యంత ఖరీదైన కారు ముఖేష్ అంబానీ సతీమణి, వ్యాపారవేత్త నీతా అంబానీ సొంతం అని మీకు తెలుసా..?%భారతదేశంలో అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ. దేశంలోనే అపర కుబేరుడైన ముఖేష్ అంబానీ దగ్గర అత్యంత ఖరీదైన కారు ఉంటుందని చాలా మంది అనుకుంటారు. కానీ, భారతదేశంలో అత్యంత ఖరీదైన కారు ముఖేష్ అంబానీ సతీమణి, వ్యాపారవేత్త నీతా అంబానీ సొంతం అని మీకు తెలుసా..? ఈ కారు లక్షణాలు, శక్తివంతమైన ఇంజిన్ గురించి తెలుసుకుందాం.%అంబానీ కుటుంబం వద్ద చాలా ఖరీదైన కార్లు ఉన్నాయి. కానీ దేశంలో అత్యంత ఖరీదైన కారు ఆడి %ూ%9 చామెలియన్. ఈ కారు యజమాని నీతా అంబానీ. నీతా అంబానీ దగ్గర దేశంలోనే అత్యంత ఖరీదైన కారు ఉంది. దీని ధర దాదాపు అక్షరాల రూ. 100 కోట్లు. ఈ ఆడి కారు దాదాపు 600 హార్స్‌పవర్ శక్తివంతమైన ఇంజిన్‌తో మార్కెట్లో అందుబాటులో ఉంది.ఈ ఆడి కారు ప్రత్యేకతను పరిశీలిస్తే, దాని అతిపెద్ద ప్రత్యేకత ఏమిటంటే, ఈ కారు రంగును కేవలం ఒక బటన్ నొక్కితే మార్చవచ్చు. ఈ కారు పెయింట్ స్కీమ్ విద్యుత్తుతో తయారు చేయడం జరుగుతుంది. అదే సమయంలో, ప్రపంచవ్యాప్తంగా 11 కార్లు మాత్రమే అమ్ముడయ్యాయి.%ఆడి %ూ%9 చామెలియన్‌లో కంపెనీ 4.0 లీటర్ %ఎ%8 ఇంజిన్‌ను అందించింది. ఈ ఇంజిన్ గరిష్టంగా 600 %నూ% శక్తిని ఉత్పత్తి చేస్తుంది. అంతే కాకుండా, ఈ కారులో రెండు డోర్లు మాత్రమే రూపొందించారు. ఈ కారు పొడవు దాదాపు 5 మీటర్లు.ఈ కారు విండ్‌షీల్డ్, రూఫ్‌ను ఒకదానిలో ఒకటిగా అనుసంధానించారు. అంతేకాకుండా, ఈ లగ్జరీ కారులో మరే ఇతర కారులోనూ కనిపించని అనేక ఆధునిక ఫీచర్లు అందించారు.ఈ కారు విండ్‌షీల్డ్, రూఫ్‌ను ఒకదానిలో ఒకటిగా అనుసంధానించారు. అంతేకాకుండా, ఈ లగ్జరీ కారులో మరే ఇతర కారులోనూ కనిపించని అనేక ఆధునిక ఫీచర్లు అందించారు.

## చర్చి వరండాలో జారిపడి వ్యక్తి మృతి



**యడ్లపాడు ఆగస్టు 10 (లక్ష్యం న్యూస్):** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామం విజయ కాటన్ వద్ద వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై టి శివరామకృష్ణ తెలిపిన సమాచారం మేరకుమృతుడు అతిరాజు గురవయ్య(66) 9వ తేదీ సాయంత్రం04:00 గంటల సమయంలో తమ ఇంటి పక్కన ఉన్న చర్చ్ వరండాలో జారిపడి తల వెనుక భాగంలో గాయం అయినదని వెంటనే 108 అంబులెన్స్ ద్వారా అతనిని చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ,10వ తేదీ తెల్లవారుజామున 03:30 గంటలకు గురవయ్య మరణించాడని తెలిపారు.ఈ ఘటనపై అతని కుమారుడు అతిరాజు మల్లికార్జున ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహానికి శవపంచనామా నిర్వహించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై టి శివరామకృష్ణ తెలియజేశారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
సోమవారం 11 ఆగస్టు 2025

# సాయి సందేశం 'సబ్‌కా మాలిక్ ఏక్'

**సబ్‌కా మాలిక్ ఏక్ అన్న సందేశంతో యావత్ మానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన సాయి భగవాన్ మందిరం మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా షిర్డిలో ఉంది. ఫకీర్ అవతారంలో అనేక మహిమలు ప్రదర్శించిన సాయినాథుడు ఇప్పటికీ సమాధి నుంచే భక్తులకు అభయమిస్తాడని అసంఖ్యాక సాయి భక్తుల నమ్మకం. సాయి మందిరాన్ని దర్శించుకునేందుకు రోజు వేలాది భక్తులు షిర్డికి వస్తుంటారు.**






**శ్రద్ధ, సబూరి ..** శ్రద్ధ అంటే విశ్వాసం, భక్తి, సబూరి అంటే ఓర్పు, సాధన సందేశాలతో మానవాళికి అమూల్యమైన శాంతి సందేశాన్ని ఇచ్చారు. సాయినాథుడు ఎక్కడ జన్మించారు అన్న అంశంపై వేర్వేరు వాదనలు ఉన్నాయి. అహ్మద్‌నగర్ జిల్లాలోనే 19 శతాబ్దంలో జన్మించినట్టు కొందరు పర్భానీ జిల్లాలో జన్మించినట్టు మరికొందరు పేర్కొంటారు. అయితే ఈ వాదనలను పక్కనబెడితే హిందూ, ముస్లింల మధ్య సఖ్యతకు కృషి చేసిన మహనీయుల్లో ఆయన అగ్రగణ్యుడు.
షిర్డిలోని పాత మసీదు మందిరాన్నే తన నివాసంగా చేసుకొని మత సామరస్యత కోసం శ్రమించారు. ఇప్పుడు ఆ మందిరాన్ని ద్వారకామాయిగా పిలుస్తున్నారు. సమాధి మందిరం పక్కన ఉన్న గురుస్థానంలో ఆయన కూర్చొని ఉండేవారు. తొలిసారిగా 1854లో బాలసాయిని వీక్షించిన గ్రామస్థులు ఆశ్చర్యపోయారు. ఎప్పుడూ ధ్యానంలో ఉండే సాయిని అనేక ప్రశ్నలు అడిగేవారు. అనంతరం ఆయన కొంతకాలం కనిపించలేదు.

**ఆవో సాయి..** షిర్డి గ్రామంలోని ఖండోబా మందిరంలో మహల్సాపతి పూజరిగా ఉండేవారు. ఒకసారి సాయి ఆ గ్రామంలోకి తిరిగి ప్రవేశించారు. ఆయనను చూసిన మహల్సాపతి ఆవో సాయి అని ఆహ్వానించారు. దీంతో ఆయన నామం సాయిగా స్థిరపడింది. భగవంతునికి ఎలాంటి పేర్లు ఉండవు. భక్తులు ఏ పేరుతో పిలిస్తే పలుకుతారు అదే రీతిలో సాయిబాబాగా ప్రఖ్యాతిచెందారు. సాయి మహిమలను వీక్షించిన అనేక మంది ఆయన శిష్యులుగా మారారు. మహల్సాపతి, శ్యామ, హరి సీతారాం, దామోదర్... తదితరులు ఆయన శిష్యగణంలో ఉండేవారు. స్వామివారి మహిమలు దేశమంతటా వ్యాపించడంతో అనేకమంది భక్తులు షిర్డికి రావడం ప్రారంభించారు. 1918లో ఆయన సమాధి చెందారు. అయితే సమాధి నుంచే భక్తులను అభయమిస్తుంటాను అన్న ఆయన దివ్య వ్యాఖ్యల ఫలితంగా షిర్డిక్షేత్రం భక్తజన క్షేత్రంగా మారిపోయింది.

**సమాధిమందిర నిర్మాణం:** బాబా భక్తులలో నాగ్‌పూర్‌కు చెందిన గోపాల్‌రావు బూటి ఒకరు. ఆయన కలలో స్వామి కనిపించి తనకు సమాధి మందిరాన్ని నిర్మించమని కోరారు. దీంతో బూటి ఆయనకు మందిరాన్ని నిర్మించారు. అదే మనం నేడు చూస్తున్న సమాధి మందిరం. షిర్డి ప్రవేశమే అన్ని పాపాలకు పరిహారం అన్న బాబా సూక్తికి అనుగుణంగా రోజు వేల మంది భక్తులు సాయి సన్నిధానానికి వస్తుంటారు. మందిర ప్రవేశంతోనే స్వామి దివ్యమంగళ స్వరూపాన్ని వీక్షిస్తూ దివ్యానుభూతి చెందుతారు. ద్వారకామాయితో పాటు చావడి, గురుస్థానం, నందదీప్, లెండి గార్డెన్స్... తదితర ప్రాంతాలను మనం చూడవచ్చు. ఈ ప్రదేశాల్లో సాయి నడియాడిన అంశం మనకు గుర్తుకు వస్తే మనస్సులో ఆధ్యాత్మిక భావన అలముకుంటుంది. సాయి సంస్థాన్ వారు బాబా వస్తువులతో ప్రత్యేకంగా ఒక ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. వీటిని కూడా వీక్షించవచ్చు.

**వసతి సౌకర్యం ...**
సంస్థాన్ వారు అనేక వసతి సముదాయాలను నిర్వహిస్తున్నారు. వీటిని ఆన్‌లైన్ ద్వారా ముందుగానే రిజర్వ్ చేసుకోవచ్చు,
ప్రైవేటు వసతి గృహాలు ఎక్కువగా ఉన్నాయి. భక్తులు వారి ఆర్థిక స్థోమతకు తగినట్టుగా గదులను తీసుకోవచ్చు.

**ఎలా చేరుకోవచ్చు ..**
దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి షిర్డికి రైలు, బస్సు సౌకర్యముంది.
హైదరాబాద్ నుంచి అజంతా ఎక్స్‌ప్రెస్, సాయినగర్ ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి. అజంతా ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లేవారు నాగర్‌సోల్ స్టేషన్‌లో దిగాలి. అక్కడ నుంచి షిర్డికి అనేక వాహనాలు ఉంటాయి. సాయినగర్ ఎక్స్‌ప్రెస్‌లో వెళితే నేరుగా షిర్డి చేరుకోవచ్చు.
షిర్డి సమీపంలో విమానాశ్రయాన్ని నిర్మించారు. ఇప్పటికే పలు విమాన కంపెనీలు సర్వీసులను అందిస్తున్నాయి.
ఔరంగాబాద్ విమానాశ్రయంలో దిగి వాహనాల ద్వారా షిర్డి చేరుకోవచ్చు.

# శ్రీ అరవిందుల తత్త్వ దర్శనం!



సాధన త్రికరణ శుద్ధిగా వుంటే యోగమార్గంలో ఫలితం నూరు శాతం లభిస్తుంది. 1926లో ఇవాళ్టి (24 నవంబర్) రోజున రాత్రి 8 గంటల వేళ శ్రీకృష్ణుడు నేరుగా నడిచి వచ్చి శ్రీ అరవిందుని హృదయంలోకి ప్రవేశించాడు. ఆయన తుదిశ్వాస విడిచేవరకు పరమాత్మ అక్కడే నివాసమున్నాడు. ప్రతి సంవత్సరం '24 నవంబరు'ను శ్రీ అరవిందాశ్రమం వారు 'సిద్ధిదినం'గా పాటిస్తారు. నిజానికి ఈ రోజును 'శ్రీకృష్ణారవింద సంయోగ దినం'గా భావించాలి. శ్రీ అరవిందులకు 1908 ప్రాంతంలో విష్ణు భాస్కర లేలే అనే యోగి పుంగవునితో పరిచయమైంది. లేలే మహాశయుడు తనకు హఠయోగం నేర్పాడు. ధ్యానమార్గాన్ని చూపాడు. 'ధ్యానం వేళ ఆలోచనలేవీ పెట్టుకోవద్దు. నీ మెదడును నువు బయటి పదార్థం వలె చూస్తూ ఉండు. మెదడులోకి ఆలోచనలు ఒకటొకటిగా వస్తుంటవి. అవి నీ అంతర్నేత్రానికి కనపడుతూ వుంటాయి. వచ్చిన ఆలోచనలను వచ్చినట్టుగా బయటకు పారద్రోలు. తదుపరి నీ మేధ నిశ్చలమవుతుంది' అన్నది ఆ గురువు ఉద్బోధ. శ్రీ అరవిందులు అక్షరాలా దీనిని అమలు జరిపారు. ధ్యానం మొదలుపెట్టిన మూడోరోజే తథాగతుడు ప్రవచించిన నిర్వాణస్థాయికి శ్రీ అరవిందులు చేరుకొన్నారు. అలీపూర్ కుట్రకేసులో విచారణ ఖైదీగా ఆయన కారాగారవాసం అనుభవించారు. అక్కడ వారికేమీ పనిలేదు. విష్ణు భాస్కర లేలే ఉపదేశించిన మార్గంలో పూర్తిస్థాయిలో సాధన చేశారు. గీతాధ్యయనమూ చేశారు. కారాగారంలో ఆయనకు 'శ్రీకృష్ణ దర్శనం' లభించింది. ఆయనకు తోటి ఖైదీలు, పోలీసులు, జైలరు, తనకు అనుకూలంగా-ప్రతికూలంగా కేసును వాదిస్తున్న ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణునివలెనే కనపడసాగారు. తన పక్షాన తాను ఒక్క వాక్యమైనా మాట్లాడలేదు. న్యాయమూర్తి శ్రీ అరవిందుని నిరపరాధిగా విడుదల చేశారు. ఈ అనుభవంతో ఆయన జీవితలక్ష్యమే మారిపోయింది. అరవిందుని కార్యరంగం స్వాతంత్ర్య పోరాటం నుండి ఆధ్యాత్మిక రంగానికి మారింది. 'మన్ను తిన్నాడని' బాలకృష్ణునిపై అభియోగం. 'తినలే'దన్నాడు కన్నయ్య. 'నోరు తెరువు చూస్తా' అన్నది యశోద. ఆ చిన్నినోట్లో పద్నాలుగు భువనాలు ఆమెకు దర్శనమిచ్చాయి. శ్రీ అరవిందులు తన ధ్యానసాధనలో వీటినే దర్శించారు. అక్కడి వాతావరణ పరిస్థితులు, జీవుల స్థితిగతులను అన్నిటినీ ఆయన ఆంగ్లభాషలో రచించిన 'సావిత్రి' మహాకావ్యంలో మనం చదువవచ్చు. 'మహాభారతం'లోని 'సావిత్రి-సత్యవంతుల' కథ అంతా ఆయనకు దృశ్యకావ్యంలా దర్శనమిచ్చింది. సృష్టి, స్థితి, లయలకు చెందిన సరంజామా మొత్తం వారికి ఆ కథలో గోచరించింది.ఉఈ భూమిపై నివసించే జీవజాలమంతటికీ ఉత్కృష్ట ప్రాణి మానవుడేనని మనందరి విశ్వాసం. శ్రీ అరవిందుల దృష్టిలో మనం అధమశ్రేణి మానవులం. ఉత్కృష్ట మానవుడింకా ఉద్భవింపవలసే వున్నది. మన దేహంలోని జీవాత్మ.. పరమాత్మ స్వరూపమే అని మనలో కొందరం భావిస్తున్నాం. ఉత్కృష్ట మానవుడు ఈ భావనను నిరంతరమూ అనుభవిస్తుంటాడు. ఈ అనుభవానికి సంబంధించిన అనుభూతికి మినహాయింపులు ఉండవు. భూలోకంలోని మానవులందరూ స్వర్లోక జీవులకువలె తాము పరమాత్మ అంశ అన్న నిరంతర స్పృహతో జీవిస్తుంటారన్నమాట. 'అతిమానస అవతరణం' ద్వారా ఈ ప్రక్రియ సాధ్యమవుతుందని శ్రీ అరవిందులు చెప్పి వున్నారు. దానికోసం వారు తమ తపస్సు మొత్తాన్ని ధారపోశారు. మనం చేసే ప్రతి పనినీ భగవంతుడు మన ఎదురుగా నిల్చొని చూస్తున్నాడన్న భావనతో చేస్తే చాలు, 'అతి మానస అవతరణం' సాకారమై భువి దివిగా మారిపోతుంది.

# వేదమంత్రాల శక్తికి మూలం?



మంత్రాలకు చింతకాయలు రాలుతాయా? అని ప్రశ్నించే వారు వేదమంత్రాల మహాబలానికి మూలం తెలుసుకోవాలి. వేదాల జ్ఞానసంపదనుబట్టే దాని గొప్పతనం అర్థమవుతుంది. సృష్టితోపాటు ఉద్భవించినట్టుగా భావిస్తున్న వేదవిజ్ఞాన సారాన్ని ఆనాటి మహర్షులే కనుక గ్రహించి మానవజాతికి అందించక పోయుంటే ఇవాళ భూమిపై ఈ కాస్త ధర్మమైనా నిలిచేది కాదని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. అప్పుడు మానవుల జీవితాలు తెరచాపల్లేని నావల్లా అగమ్యగోచరం, నిరర్థకమేకాక నిస్సారమయ్యేవనీ వారంటారు. వేదవాఙ్మయం ఎప్పుడు, ఎలా పుట్టిందనడానికి ఇప్పటికే కొన్ని భావనలు ప్రచారంలోకి వచ్చాయి. ఎవరికి వారు ఏదో ఒక ఆధారాన్నిబట్టి నిర్ధారిస్తున్నారు. శాస్త్రీయ మూలాధారమే అత్యంత ప్రామాణికమవుతుంది. న్యూఢిల్లీకి చెందిన రిటైర్డ్ సీనియర్ ప్రొఫెసర్ ఏవీ మొహరిర్ వెలిబుచ్చిన ఇటీవలి ప్రతిపాదన ఈ కోణంలో ఆలోచింప చేసేదిగా ఉంది. ప్రపంచంలోనే అతిప్రాచీనమైన ఆధ్యాత్మిక తత్వంగా అద్వైత సిద్ధాంతాన్ని పేర్కొంటూనే, వేదమంత్రాలు సృష్టి ఆరంభంలో విశ్వశక్తి ప్రేరణతోనే అత్యంత ప్రాకృతికంగా ఆవిర్భవించినట్లు ఆయన తెలిపారు. వేదాలు అపౌరుషేయాలని (ఎవరూ రాయనివి) భారతీయ తత్వవేత్తలు ఏనాడో తేల్చారు. మన పౌరాణికాల ప్రకారం ప్రళయాలు-ప్రణవాలు (సృష్టి ఆరంభం) ఒక మహాకాలచక్రంలో భాగం. గత ప్రళయం తర్వాత కృతయుగంతో మొదలై త్రేతా, ద్వాపర, కలి యుగాల పిమ్మట మళ్లీ ప్రళయం సంభవిస్తుంది. ఈ కృతయుగ కాలం మొదట్లోనే శ్రీమహావిష్ణువు మత్స్యావతారం దాల్చి, వేదాలను ఎత్తుకెళ్లిన సోమకాసురుడు అనే రాక్షసుని వధించి వాటిని రక్షించాడు. కాబట్టి, అవి తొలియుగం నాటికే వున్నట్టుగా భావించాలి. హైందవ విశ్వాసం మేరకు కృత(సత్య) యుగంతో సృష్టి ప్రారంభమై ఇప్పటికీ అనేక లక్షల సంవత్సరాలు అయింది. వేదాల సృష్టికర్త బ్రహ్మదేవుడే అన్న పౌరాణిక కథా వాడుకలో ఉంది. వేదనాగరికత క్రీ.పూ.1200 సంవత్సరం నాటిదని కొందరు, కాదు క్రీ.పూ.4000 సంవత్సరాల కిందటిదని మరి కొందరు భావిస్తున్నారు. వేదకాలం విషయంలో భిన్నాభిప్రాయాలున్నప్పటికీ అత్యధిక హైందవులు ఇవి అనాదిగా ఉన్నవేనని విశ్వసిస్తున్నారు. ప్రత్యేకించి ఎవరూ రాసినవి కాకపోయినా, లభ్యమవుతున్న సాహిత్య, చారిత్రకాది ఆధారాల మేరకు సంస్కృత భాషలోనే వేదవాఙ్మయమంతా గ్రంథస్తం అయిందన్నది స్పష్టం. అసలు, ఈ దేవభాష (సంస్కృతం)లోకి వేదాలు ఎలా రూపాంతరం చెందాయి? ఎవరూ రాయకపోతే వీటికి అక్షరరూపు ఎలా సిద్ధించింది? అన్న ప్రశ్నలకు రిటైర్డ్ ప్రొఫెసర్ ఏవీ మొహరిర్ విపులమైన అభిప్రాయాన్నే వ్యక్తంచేశారు. కిందటేడాది (2018) అక్టోబర్ 1-7 మధ్య వెలువడిన యూనివర్సిటీ ఆయన పరిశోధనాత్మక వ్యాసం (సైన్స్, స్పిరిచువాలిటీ అండ్ గాడ్: యాన్ అటెంప్టెడ్ సింథసెస్) ఈ విషయాన్ని సమగ్రంగా చర్చించింది. న్యూఢిల్లీలోని ఐఏఆర్ఐ (ఇండియన్ అగ్రికల్చరల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్)కు చెందిన డివిజన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఫిజిక్స్‌కు అధిపతిగా, డీన్‌గా పనిచేసి ఆయన రిటైరయ్యారు. వేదాలు అనాదిగా ఉన్నవన్న సనాతన వాదుల అభిప్రాయాన్ని ఏకీభవించే రీతిలోనే ఆయన అభిప్రాయం ఉండడం గమనార్హం.

# రాశిఫలాలు



**మేషం**
సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు. నూతన వస్తు, ఆభరణాలను పొందుతారు. కుటుంబ సౌఖ్యం లభిస్తుంది. రుణబాధలు తొలగిపోతాయి. ధైరసాహసాలతో ముందుకు వెళ్తారు. ప్రయత్నకార్యాలన్నీ వెంటనే ఫలిస్తాయి. ఆకస్మిక ధనలాభం ఏర్పడుతుంది. నూతన కార్యాలకు ఆటంకాలున్నా సత్ఫలితాలు పొందుతారు. స్థానచలన సూచనలు ఉన్నాయి. సన్నిహితులతో విరోధం ఏర్పడకుండా మెలగడం మంచిది.

**వృషభం**
కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. వేళప్రకారం భుజించడానికి ప్రాధాన్యమిస్తారు. చంచలం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. మనోనిగ్రహానికి ప్రయత్నించాలి. అనారోగ్య బాధలు స్వల్పంగా ఉన్నాయి. సన్నిహితులతో విరోధం ఏర్పడకుండా మెలగడం మంచిది. స్వల్ప అనారోగ్యబాధలు ఉంటాయి. వృధాప్రయాణాలు చేస్తారు. ప్రతివిషయంలో వ్యయ, ప్రయాసలు తప్పవు.

**మిథునం**
పట్టుదలతో కొన్నికార్యాలు పూర్తిచేసుకోగలుగుతారు. వృత్తిరీత్యా గౌరవ, మర్యాదలు పొందుతారు. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. మనోల్లాసాన్ని పొందుతారు. శుభవార్తలు వింటారు. శుభకార్యప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. ఒక ముఖ్యమైన కార్యక్రమం పూర్తవుతుంది. స్వల్ప అనారోగ్య బాధలు ఉంటాయి.

**కర్కాటకం**
ప్రతి విషయంలో అభివృద్ధి ఉంటుంది. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. కుటుంబంలో ఆనందోత్సాహాలు లభిస్తాయి. బంధు, మిత్రులతో కలుస్తారు. సమాజంలో గౌరవం లభిస్తుంది. సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారు.

**సింహం**
తలచిన కార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. స్థిరాస్తులకు సంబంధించిన సమస్యల్లో జాగ్రత్తగా ఉండటం మంచిది. మోసపోయే అవకాశాలు ఉంటాయి. ఆర్థికపరిస్థితి ఆందోళనకరంగా మారుతుంది. నూతనకార్యాలు ప్రారంభించకూడదు. ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు. కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. చంచలం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి.

**కన్య**
తరచూ ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. అకాల భోజనం వల్ల ఆరోగ్యం చెడిపోతుంది. చిన్న విషయాల్లో మానసిక ఆందోళన చెందుతారు. వృత్తిరీత్యా జాగ్రత్తగా ఉండటం మంచిది. సహనం అన్నివిధాలా శ్రేయస్కరం. ఆవేశంవల్ల కొన్ని పనులు చెడిపోతాయి. ఊహించనికార్యాల్లో పాల్గొనే అవకాశం ఉంటుంది. ఆత్మీయులను కలవడంలో విఫలమవుతారు.

**తుల**
ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. బంధు మిత్రులతో విరోధం ఏర్పడే అవకాశాలుంటాయి. స్త్రీల మూలకంగా శత్రుబాధలను అనుభవిస్తారు. ఏదో ఒక విషయం మనస్తాపానికి గురిచేస్తుంది. పగ సాధించే ప్రయత్నాన్ని వదిలివేయడం మంచిది.

**వృశ్చికం**
గృహంలో జరిగే మార్పులవల్ల ఆందోళన చెందుతారు. బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది. చేసే పనులలో ఇబ్బందులు ఉంటాయి. కొత్త పనులను ప్రారంభించడం మంచిదికాదు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఆకస్మిక భయాందోళనలు దూరమవుతాయి. రుణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. కుటుంబంలో మనశ్శాంతి లోపిస్తుంది.

**ధనుస్సు**
ఇంతవరకు అనుభవించిన కష్టాలన్నీ క్రమేణ తొలగిపోతాయి. నూతన కార్యాలకు శ్రీకారం చుడతారు. కుటుంబ సౌఖ్యం సంపూర్ణంగా ఉంటుంది. బంధు, మిత్రులతో కలిసి సరదాగా కాలక్షేపం చేస్తారు. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. గొప్ప వ్యక్తిని కలుస్తారు. వృత్తి, ఉద్యోగరంగాల్లో కోరుకున్న అభివృద్ధి ఉంటుంది. ముఖ్యమైన కార్యాలు పూర్తవుతాయి.

**మకరం**
కుటుంబంలో చిన్నచిన్న గొడవలు వచ్చే అవకాశం ఉంది. పరిస్థితిని మీ అదుపులో ఉంచుకోండి. ప్రయాణాల్లో అప్రమత్తత అవసరం. ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి రుణప్రయత్నాలు చేస్తారు. బంధు, మిత్రుల సహాయ సహకారాలు ఆలస్యంగా లభిస్తాయి. నూతనకార్యాలు ఆలస్యంగా ప్రారంభిస్తారు. అల్పభోజనం వల్ల అనారోగ్యాన్ని పొందుతారు.

**కుంభం**
బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త పడటం మంచిది. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటారు. స్వల్ప అనారోగ్య బాధలుంటాయి. వృత్తి, ఉద్యోగరంగంలో అభివృద్ధి ఉంటుంది. మానసిక ఆందోళనతో కాలం గడుస్తుంది. ప్రయత్నలోపం లేకున్నా పనులు పూర్తిచేసుకోలేకపోతారు. నూతన వ్యక్తుల జోలికి వెళ్లకూడదు. మనోల్లాసాన్ని పొందుతారు.

**మీనం**
అనవసరమైన భయాందోళనలు తొలగిపోతాయి. ప్రయాణాలు జాగ్రత్తగా చేయడం మంచిది. వృత్తి ఉద్యోగరంగాల్లో స్థానచలన సూచనలు ఉన్నాయి. ఆర్థిక పరిస్థితిలో మార్పులు ఉంటాయి. రుణప్రయత్నాలు చేస్తారు. ఆత్మీయుల సహకారం ఆలస్యంగా లభిస్తుంది. అంతటా అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. ఇతరులకు ఉపకారం చేయడానికి వెనుకాడరు.

# స్వాతంత్ర పోరాట కుటుంబానికి ఆదరణ ఏది?

## దారపు బంతుల వద్దే జీవనం పాలకులు ఓసారి ఈ వైపు కన్నెత్తి చూడండి...










బానిసత్వం, నిరంకుశత్వం, క్రూరత్వం, హింసాయత్వం మనిషి స్వేచ్ఛా మనుగడకే దారిలేని కాలం.. బ్రిటిష్ ప్రభుత్వ పరిపాలనా విధానం...ఆ పాలన విముక్తి కోసం స్వేచ్ఛాయుత జీవనం కోసం.. మన దేశ స్వాతంత్ర సమపార్జన కోసం.. అందరూ ఒక్కటై ఉద్యమ బాట పట్టిన మహా ఘట్టం స్వాతంత్ర పోరాటం... ఆ స్వతంత్ర పోరాటంలో లక్షలాదిమంది ఉద్యమం సాగించిన వారిలో ఎన్నో లక్షల మంది భరతమాత ఒడిలో కనుమరుగైనా వారు అందించిన స్వేచ్ఛా వీచికలు నేటి భారతావనికి ఊపిరిని పోస్తోంది.. అయితే తమ సర్వస్వం దేశం కోసమే అంటూ పోరాడిన మహానుభావులు చరిత్ర గమనంలో కలిసిపోయిన వారి.... మూలాలకు ప్రతీకలైన వారసులు పేదరిక కబంధ హస్తాల్లో అత్యంత సాధారణ జీవితం గడుపుతూ నలిగిపోతున్నారు...గతాన్ని వారు చూడకపోయినా వారి చరిత్రకు గుర్తుగా ప్రభుత్వం ఇచ్చిన తామ్రపత్రం సర్టిఫికెట్ మాత్రమే ఉన్నాయి. వయసు మీద పడిన బ్రతుకు భారం మోయలేక పోయినా దారపుండలను తయారు చేసే కాయ కష్టం తమ కన్నీళ్లను తుడవకపోయినా దేశం కోసం, సమాజం కోసం తమ తల్లిదండ్రులు చేసిన ఉద్యమ పోరాటం ఆనందభాష్పాలై మానసిక ధైర్యాన్ని ఇస్తాయన్నటున్నారు వారు. ఇది ఒక

**కొస మెరుపే ఇలాంటివి ఇంకా ఎన్నో ఉన్నాయి. అది కూడా మన తెనాలి పట్టణంలోనే......**

గుంటూరు జిల్లా తెనాలి పట్టణానికి చెందిన అడిగోపుల నరసింహారావు బాలా త్రిపుర సుందరి దంపతులు స్వతంత్ర



సంగ్రామంలో చురుకుగా పాల్గొన్నారు. 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అరెస్టు అవటంతో వీరిని రాజమండ్రి, వరంగల్, తమిళనాడు లోని వేలూరు కర్ణాటకలోని బళ్ళారి జైలులో జైలు జీవితాన్ని అనుభవించారు. స్వతంత్ర సంగ్రామం అనంతరం వీరు చేసిన త్యాగాల గుర్తుగా ప్రభుత్వం తామ్రపత్రం లను అందించి గౌరవించింది. వీరి కుమారుడు అడిగోపుల ఉమామహేశ్వర రావు దారపు బంతులయంత్రం వద్ద పనిచేస్తూ రోజువారి కూలి తో అద్దె ఇంట్లో కాలం వెళ్లదీస్తున్నారు. కనీసం ఇంటి స్థలం కూడా లేదు. తల్లిదండ్రులు స్వతంత్ర సంగ్రామం లో పాల్గొని సాధించిన తామ్ర పత్రంలను, అప్పటి పోలీసు అధికారులు రికార్డ్ చేసిన ఎఫ్ఐఆర్ కాపీని జ్ఞాపికలుగా భద్రపరుచుకున్నారు. తల్లిదండ్రుల త్యాగాలకు గుర్తింపు ఇచ్చి కుటుంబాన్ని ఆదుకుంటారేమోనని అధికారులు చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయింది. చివరకు దారపు బంతుల యంత్రాల వద్ద జీవనం సాగిస్తూ దీనస్థితిలోనే ఉన్నారు. జిల్లా కలెక్టర్ ఈ త్యాగధనుల కుటుంబాన్ని ఆదరించి ఆదుకోవాలని ఆయన వేడుకుంటున్నారు.

**లక్ష్యం ప్రతినిధి తెనాలి**

# కొత్త గనులు, కొత్త ఉద్యోగాలకై కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి**

**రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం**

**ఎన్నికల సమయంలో హాక్ అవుతున్న ఈవీఎం మిషిన్లు**

**రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10 (లక్ష్యం న్యూస్)**సింగరేణి సంస్థలో కొత్త గనులు, కొత్త ఉద్యోగాలు తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, కొత్త గనుల టెండర్ లో సింగరేణి సంస్థ సైతం పాల్గొనేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఆదివారం నియోజవర్గ పర్యటనలో భాగంగా ముందుగా మందమర్రి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం బి 1 క్వార్టర్ లో నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాల పురోగతిపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రోడ్లు డ్రైనేజీలు తదితర పలు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గత



బిఆర్ఎస్ ప్రభుత్వం తన పదేళ్ల పరిపాలనలో చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారులోకి వచ్చిన వెంటనే పదివేల టీచర్లు పోస్టులు భర్తీ చేయడం జరిగిందని, నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ బాగుందని ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో 70 శాతం అడ్మిషన్లు పెరిగాయన్నారు. సింగరేణిలో నూతన గనులను తీసుకురావడానికి కృషిచేసి, స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బీహార్ లో ఒక్కొక్క నియోజకవర్గంలో లక్ష దొంగ ఓట్లు నమోదు అయ్యాయని రాహుల్ గాంధీ మీడియా ముందు బహిర్గతం చేశారన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఓటర్ జాబితాను ఇవ్వమని ఎన్నికల కమిషన్ ను రాహుల్ గాంధీ కోరితే డేటా ఢిల్లీ చేశామని ఎన్నికల కమిషన్ చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రజల సొంతింటి కల ఆకాంక్షను గత బిఆర్ఎస్ ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తున్నామని, చెన్నూరు నియోజకవర్గంలో 3800 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. అదేవిధంగా చెన్నూరు నియోజకవర్గం ప్రజలకు తాగునీటి కష్టాలు తీర్చేందుకు 100 కోట్ల రూపాయలతో అమృత స్కీం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. అదేవిధంగా చెన్నూరు నియోజకవర్గంలో ఇసుక మాఫియా, భూ దందాలకు చెక్ పెట్టమని తెలిపారు. లక్ష కోట్ల రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్లకే పరిమితమైందని, అవే లక్ష కోట్లతో తెలంగాణలో నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు వచ్చేవన్నారు. కేవలం కమిషన్ల కోసమే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు చేపట్టిందని ఆరోపించారు. దేశంలో ఎన్నికల సరళిని ఈవిఎం లతో కొనసాగించాలని ఎన్నికల కమిషన్ ను రాహుల్ గాంధీ కోరితే, బీజేపీ తప్పుపడుతుందని, ఈవీఎం మిషన్ లు ఎన్నికల సమయంలో హాక్ అవుతున్నాయని ఆరోపించారు. ఎన్నికల ఓటింగ్ ప్రక్రియలో అవకతవకలకు తావు లేకుండా బ్యాలెట్ పద్ధతిని ప్రవేశపెట్టాలని అన్ని పార్టీలు కోరుతున్నాయని తెలిపారు.

# పిడిఎస్యూ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10 (లక్ష్యం న్యూస్)** జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర విద్య, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మార్క్స్ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించి, ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఈఓ పోస్టులు భర్తీ చేయాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను




వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉద్యమాలు నిర్వహించడానికి, భవిష్యత్ కార్యక్రమాలు నిర్మించడానికి జరపబోయే శిక్షణ తరగతులు విజయవంతానికై జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యాసంస్థలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జగజంపుల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు పి సికిందర్, డి రాజ్ కుమార్, జిల్లా నాయకులు కార్తీక్, వంశీ శ్రావణ్ లు పాల్గొన్నారు.

## ప్రజాక్షేమం కొరకే ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 10 (లక్ష్యం న్యూస్)**ప్రజల క్షేమం కొరకే ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ పనిచేస్తుందని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్, ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్ లు తెలిపారు. జిల్లాలోని మందమర్రి పట్టణంలో నూతనంగా నిర్మించిన రైల్వే ఫ్లై ఓవర్ వంతెనపై గత కొద్ది కాలంగా వరుసగా పడుతున్న వర్షాల కారణంగా గుంతలు ఏర్పడి, ప్రమాదకరంగా మారడంతో ఆదివారం ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గుంతలను తాత్కాలికంగా పూడ్చి వేశారు. ఈ సందర్భంగా అజీమొద్దీన్, ప్రభుదేవ్ లు మాట్లాడుతూ, రైల్వే ఫ్లై ఓవర్ వంతెన పై ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారడంతో, గుంతలను తాత్కాలికంగా పూడ్చి వేయడం జరిగిందని తెలిపారు. ఈ వంతెనపైనా రాత్రి సమయంలో సింగరేణి కార్మికుల తమ ద్విచక్ర వాహనాలపై విధులకు వెళ్లి రావడం జరుగుతుందని, ఒకానొక సమయంలో గుంతలు కనపడక రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని, వంతెన కు మరమ్మతులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ సంజీవ్, సభ్యులు ఎండి జావిద్ పాషా, అబిద్, చరణ్, రాజు లు పాల్గొన్నారు.

## జూనియర్ ఇంటర్ విద్యార్థి పై దాడి ఘటనలో కఠిన చర్యలు తీసుకోవాలి.

## -గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి.



దాచేపల్లి, ఆగస్టు 10(లక్ష్యం న్యూస్) దాచేపల్లిలో జూనియర్ ఇంటర్ విద్యార్థి పై జరిగిన అఘాయిత్యానికి సంబంధించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు ఆదివారం మీడియాతో మాట్లాడిన కాసు దాడి ఘటన ను తీవ్రంగా ఖండించారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ తన శాఖ తప్ప అన్ని శాఖలను చూస్తూ ఉంటాడు,తన శాఖలో ఏం జరుగుతుందో తనకు తెలియని పరిస్థితి అని కాసు ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో గురజాల నియోజకవర్గం లో గ్రామాలను పట్టణాలుగా మార్చి తాగునీరు అందించి మెడికల్ కాలేజీ తో పాటు ఇల్లు లేని వారికి ఇళ్ల పట్టాలు ఇచ్చి అభివృద్ధి పథంలో నడిపించడం జరిగిందనీ, ఈరోజు గురజాల ను పేకాట క్లబ్బులకు గంజాయి వంటి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మార్చారు కుటమి నాయకులని కాసు మహేష్ రెడ్డి మండిపడ్డారు. శనివారం జరిగిన ఘటనను ప్రేమ వ్యవహారం అని చేతులు దులుపుకోకుండా పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని కాసు మహేష్ డిమాండ్ చేశారు. కొందరు పోలీసులు కేవలం టిడిపి నాయకులకు వంత పడటానికె తప్ప ఇంకే విధంగా పనికొచ్చేలా లేరన్నారు .ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు బీఎస్పీ సమాయుత్తం



తెనాలి ఆగస్టు 10 (లక్ష్యం న్యూస్ )రానున్న స్థానిక సంస్థలఎన్నికల్లోపోటీచేసేందుకు బహుజన సమాజ్ పార్టీసమాయుత్తమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చులకూర పుష్పరాజు అన్నారు. ఆదివారం స్థానిక టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ సమీపంలోని టివిఆర్ ఫంక్షన్ హాల్ లో బీఎస్పీ తెనాలి నియోజకవర్గ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు కులాల మధ్య అధికారం చలామణి జరుగుతుందని, బహుజనులంతా ఏకతాటిపైకి వచ్చి, అధికారం కైవసం చేసుకుని, హక్కులు సాధించుకునేందుకు కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి పెగ్గెం ప్రసాదరావు మాట్లాడుతూ బహుజనుల హక్కులు సాధించుకునేందుకు బహుజన సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ఏకైక మార్గమని ఇందుకోసం ప్రతి గడపకు బీఎస్పీ మేనిఫెస్టో తీసుకెళ్తామన్నారు. జిల్లా అధ్యక్షుడు కూరపాటి సుబ్బారావు మాట్లాడుతూ బెహన్జి మాయావతి నేతృత్వంలో రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎక్కడికక్కడ కమిటీలు ఏర్పాటు చేసి, బహుజనులందరిని కలుపుకొని ముందుకు వెళ్తామన్నారు. బి.ఎస్.పి జిల్లా కార్యదర్శి తెనాలి ప్రకాష్ మాట్లాడుతూ భారతదేశంలో ఓటు హక్కు ద్వారా బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమానత్వాన్ని తీసుకువచ్చారని అన్నారు. తెనాలి నియోజకవర్గం అధ్యక్షుడు కారుమంచి సునీల్ మాట్లాడుతూ అన్నీ సమస్యలకు పరిష్కారం మాస్టర్ కి పొలిటికల్ పవర్ అని, బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షీరామ్ చెప్పిన మాటలు బహుజనుల సంక్షేమానికి ఉద్దేశించినవని నేడు జరిగిన సమీక్ష సమావేశంలో అన్ని వార్డులు గ్రామాల్లోనూ కమిటీలు ఏర్పాటు చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దీటుగా ఎదుర్కొంటామన్నారు.